జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ | శనివారం 15 ఆగస్టు 2026 | సంపుటి : 16 | సంచిక : 194 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

# ధర్పల్లిలో చిన్నారికి డెంగ్యూ..

## కాలనీని సందర్శించిన అధికారులు

**ధర్పల్లి, ఆగస్టు 14**

మండల కేంద్రంలోని ఓ కాలనీకి చెందిన 12 ఏండ్ల చిన్నారికి డెంగ్యూ సోకినట్లు ఎంపీవో శ్రీధర్ తెలిపారు. చిన్నారికి డెంగ్యూ సోకిందన్న విషయం తెలియగానే శుక్రవారం ఆరోగ్య సిబ్బంది, అధికారులతో కలిసి కాలనీకి వెళ్లి బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం బాగానే ఉన్నట్లు తెలిపారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే తాగాలని సూచించారు. అనంతరం దోమలు వ్యాప్తి చెందకుండా పరిసరాలతో పాటు కాలనీలో బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారీ చేయించినట్లు ఎంపీవో తెలిపారు. ప్రతిఒక్కరూ దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని, నివాసిత పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ కార్యదర్శి రాకేశ్, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.



### ఎల్ నీలో ప్రభావాన్ని అధిగమించేందుకు

# పలు సూచనలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు అందరూ అధికారులు సమన్వయంతో పనిచేయాలని రైతులు పంట మార్పిడి తప్పనిసరిగా చేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. శుక్రవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ఎన్ నినో నేపథ్యంలో పంట మార్పిడి, మండల ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ గూర్చి ఆయా శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ..! రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా వర్షాలు కురిసాయని, ఆ నీటిని పూర్తిగా తాగునీటికి మాత్రమే ఉపయోగించనున్నట్లు తెలిపారు. సూచించిన విధంగా పంట మార్పిడి కొన్ని జిల్లాలలో ఆశించిన స్థాయిలో చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎల్ నీ నో ప్రభావం ఈనెల ఆఖరి నుండి మొదలవుతుందని, సాంప్రదాయ పంటలు కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని, రైతులకు ఆదాయం - మిగతా 2లో

# జెండా పండుగకు ముస్తాబు

**కంఠేశ్వర్/కామారెడ్డి**

జెండా పండుగకు ఉభయ జిల్లాలు ముస్తాబయ్యాయి. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలతో పాటు ప్రైవేట్ సంస్థల్లోనూ మువ్వన్నెల జెండాలను ఎగురవేసేందుకు సన్నాహాలు చేశారు. కలెక్టరేట్లతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. నిజామాబాద్‌లోని పోలీసు పరేడ్‌గ్రౌండ్‌లో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, కామారెడ్డిలో మరో ప్రభుత్వ సలహాదారు వి.హన్మంత్‌రావు జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నిజామాబాద్‌లో పంద్రాగస్టు వేడుక ఏర్పాట్లను కలెక్టర్ భవేశ్ మిశ్రా, సీపీ సాయిచైతన్య, అదనపు కలెక్టర్ భుజంగరావు శుక్రవారం పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. వారి వెంట జిల్లా రెవెన్యూ అధికారి గీత, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్‌కుమార్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ట్రైనీ ఆర్డీవో సందీప్, జడ్పీ సీఈవో సాయాగౌడ్, డీఆర్డీవో సాయన్న, ఏసీపీ ప్రకాశ్ తదితరులున్నారు.



# ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)**

వ్యాపారాల అభివృద్ధికి సాంకేతిక, మార్కెటింగ్ ఆర్థిక సహకారం డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించి, వారు నిర్వహిస్తున్న వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలు, మార్గదర్శకత్వం, మార్కెటింగ్ మరియు ఆర్థిక అవకాశాలను అందించడమే ఇంక్యుబేటర్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. డే-ఎన్ ఆర్ ఎల్ ఎం-ఎస్ సి ఆర్ పి. ఆధ్వర్యంలో మహిళల నేతృత్వంలో కొనసాగుతున్న వ్యాపారాలను మరింత బలోపేతం చేయడం, అభివృద్ధి సామర్థ్యం ఉన్న వ్యాపారాలను గుర్తించి వాటికి అవసరమైన సహకారం అందించడం కోసం శుక్రవారం జిల్లా స్థాయిలో ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా వ్యాపారవేత్తలకు తమ వ్యాపారాలను కేవలం చిన్న స్థాయిలో కొనసాగించకుండా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యాపార విస్తరణ, నాణ్యత పెంపు, సాంకేతికత వినియోగం, మార్కెటింగ్, ఉత్పత్తుల బ్రాండింగ్, మార్కెట్ అనుసంధానం మరియు ఆర్థిక వనరుల సమీకరణ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా వ్యాపారాలకు ఇంక్యుబేటర్ ద్వారా - మిగతా 2లో

# బెదిరింపులతో డబ్బుల వసూళ్లు

- ఆత్మహత్యకు ప్రేరేపణ కేసులో ఇద్దరి అరెస్ట్
- ఆర్టీఐ ద్వారా ఉద్యోగ వివరాల సేకరణ..
- ఉద్యోగం పోయేలా చేస్తామని బెదిరింపులు
- ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం చేసుకుని పలువురి నుంచి డబ్బుల డిమాండ్
- నిందితులను కోర్టులో హాజరుపరిచిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్



## బాల్కొండ మండల కేంద్రంలో పి ఆర్ టి యు ఆధ్వర్యంలో ఎన్నికలు



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 14** బాల్కొండ మండల పిఆర్టియు ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షునిగా వేల్పూర్ శ్రీనివాస్ నాలుగవసారి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఉప్పల నటరాజ్,అసోసియేట్ అధ్యక్షులుగా వై. సదానందం,కె. విద్య, ఉపాధ్యక్షులుగా తౌటు మధుసూదన్, కె.మురళి,ఎన్. ఉమారాణి,ఆర్. కృపాని, కార్యదర్శులుగా బి. శ్రీనివాస్ గౌడ్, రాస రవి,విజయలక్ష్మి, ఏ. శోభ సహా మొత్తం 12 మంది ఎన్నికయ్యారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ట్రైనీ ఐఎఎస్ అధికారి

బిరెవిన్యూ రికార్డుల పరిశీలన

బి ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ సురేష్





**ఇందల్వాయి ఆగస్టు 14 ప్రజా జ్యోతి** ఇందల్వాయి తహసిల్దార్ కార్యాలయాన్ని ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు, భూభారతి పట్టా మార్పిడి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు, ఈ సందర్భంగా ఇందల్వాయి తహసిల్దార్ బాలయ్య ను భూ భారతి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు, రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు, ఒకే పనిపై కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరికాదన్నారు, పట్టా మార్పిడి భూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ సురేష్ ఆదేశాలు జారీ చేశారు, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్, కులం, ఆదాయం, బర్త్ సర్టిఫికేట్, డెత్ సర్టిఫికెట్లలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఆన్లైన్ గడువు ప్రకారం ప్రతి ఒక్కరు తమకు కావలసిన సర్టిఫికెట్లను పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఆయన వెంట ఇందల్వాయి తహసిల్దార్ బాలయ్య, డిప్యూటీ తహసిల్దార్ శైలజ,జిపిఓ ప్రమోద్, తదితరులు ఉన్నారు

## బోధన్ ఆర్డిఓ విజయ కుమారి బోధన్ తహసీల్దార్ విట్టల్ బోధన్ కేంద్రీయ విశ్వదాలయం ను సందర్శించారు..






**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 14..** బోధన్ ఆర్టీవో విజయ కుమారి బోధన్ తాసిల్దార్ విటల్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సందర్శించారు ఆర్డిఓ విజయ కుమారి కలిసి, బోధన్ టౌన్ నందు ఉన్న శ్రీ కేంద్రీయ విద్యాలయ పాఠశాల ను సందర్శించారు బిల్లు లు, బడ్జెట్, వసతులు, తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, టాయిలెట్ లు, క్రీడా ప్రాంగణం; మొదలగు వసతులను పరిశీలించారు, బోధనా విధానాలను పరిశీలించి, ఉపాధ్యాయులతో మాట్లాడి, విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే లా కృషి చేయాలి అని సూచించారు

## 100. మీటర్ల జాతీయ జెండాతో ఘనంగా హర్ ఘర్ తిరంగ యాత్ర..






**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 14...** భారతీయ జనతా పార్టీ బోధన్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో దేశ ఐక్యతను చాటేందుకు 100 మీటర్ల భారీ జాతీయ జెండాతో హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి బోధన్ నియోజవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి గారు మాట్లడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే నేడుస్వతంత్ర స్వేచ్ఛ వాయులు నేటితరం పిలుస్తున్నారు,కావున దేశ యువత దేశ ప్రజలు వారిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడుస్తూ దేశ రక్షణలో మనం సైతం ముందుండి భారతదేశ గౌరవ ప్రతిష్టలు పెంచేలా దేశ ప్రజలందరూ కలిసి స్వతంత్ర దినోత్సవ పండగను జరుపుకోవాలని గౌరవ దేశ ప్రధాని నరేంద్ర మోడీ గారు పిలుపు ఇవ్వడం జరిగింది, అందుకే ప్రతి భారతీయుడు గర్వంగా తన ఇంటిపైన ఆగస్టు 15 నాడు జాతీయ జెండాను ఎగురవేసి స్వతంత్ర దినోత్సవం జరుపుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి బోధన్ పట్టణ అధ్యక్షులు పసులోటి గోపికిషన్, మాజీ పట్టణ అధ్యక్షులు కొలిపాక బాలరాజు, సీనియర్ నాయకులు గొడుగు ధర్మపురి, గుంత గంగాధర్, రాజులదేవి పవన్ కుమార్, హన్మండ్లు చారి,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపూర్ అరవింద్, కార్యదర్శి దేవకాటే శివరాజ్, పట్టణ అధ్యక్షుడు ఏనుగంటి గౌతమ్ గౌడ్, పార్టీ నాయకులు పప్పుల వేణు,శ్రీకాంత్, దుర్గా ప్రసాద్, గడ్డం శ్రీనివాస్, ఈ రంగారావు. మహేష్, కస్స లింగం, అనీల్ , పడాల శ్రీను, ఫణి, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలోని రాత్రి సమయంలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీబీ శ్రీనివాస్ టౌన్ సీఐ.వెంకట్ నారాయణ



**ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 14..** బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లి బైపాస్ వద్ద రాత్రి సమయంలో వాహనాలను తనిఖీ చేస్తున్న ఏసీపీ శ్రీనివాస్ టౌన్ సీఐ వెంకటనారాయణ మరియు పోలీస్ సిబ్బంది రాత్రి సమయంలో గంజాయి మత్తు పదార్థాలు సప్లై చేస్తున్నారని అనుమానంతో పోలీసులు తనకి నిర్వహిస్తున్నారు ప్రతి ఫోర్ వీలర్ కి ఆపి వాహనాన్ని చెక్ చేస్తున్నారు ఈ వాహనాల తనిఖీలో భోజనం ఏసీపీ శ్రీనివాస్ బోధన్ టౌన్ సీఐ వెంకట్ నారాయణ రూరల్ సి విజయబాబు ఎస్ఐలు సిఐలు మరియు పోలీస్ సిబ్బంది అందరూ కలిసి చాలా పకడ్బందీ గాని తనిఖీ నిర్వహిస్తున్నారు

## ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి

**-- కార్యక్రమాలు -- ఆగస్టు 17 నుంచి ప్రారంభం**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు చర్యలు -- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వారి మండల స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రతి సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలను ఆగస్టు 17వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, ఆయా మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాల్లో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించే ప్రతి దరఖాస్తును అధికారులు బాధ్యతగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి తీసుకున్న చర్యలను నమోదు చేయాలని సూచించారు.

దరఖాస్తుదారులకు పారదర్శకంగా సమాచారం అందించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను నిర్దేశిత సమయంలో పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా మండల స్థాయిలోనే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

**మండల స్థాయి ప్రజావాణి ముఖ్యాంశాలు...!**

ఆగస్టు 17 నుంచి మండల స్థాయి ప్రజావాణి ప్రారంభం ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ మండల కేంద్రాల్లోనే దరఖాస్తులు సమర్పించే అవకాశం ప్రజల సమస్యలకు త్వరిత పరిష్కారం కోసం చర్యలు దరఖాస్తులపై బాధ్యతాయుతంగా పరిశీలన పారదర్శక సేవలు, సమయపాలనకు ప్రాధాన్యత పెండింగ్ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి..!**

ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను సంబంధిత మండల స్థాయిలో ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల రూపంలో సమర్పించి, సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం అందిస్తున్న ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్తగా మారిన విద్యుత్ శాఖ కొమ్మలు





**ముప్కాల్, (ప్రజాజోతి) ఆగస్టు 14** విద్యుత్ తీగలకు ఇబ్బందిగా ఉన్న చెట్ల కొమ్మలను విద్యుత్ శాఖ సిబ్బంది 15 రోజుల క్రితం నరికారు. కానీ వాటిని తరలించే నాథుడే లేకపోవడంతో అవి అలాగే రోడ్డుపై పడి ఉన్నాయి. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో కొమ్మలు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. స్థానికులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి కొమ్మలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజావాణి సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో మారుతి



**ధర్పల్లి (ప్రజాజ్యోతి)ఆగస్టు 14** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మారుతి ఒక ప్రకటనలో తెలిపారు గ్రామీణ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 1గంట వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు కార్యక్రమంలో పాల్గొననున్నట్లు ఆయన వివరించారు

## పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం





**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 14** బాల్కొండ మండల కేంద్రంలోని వన్నెల్ (బి) చౌరస్తా వద్ద పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ లైసెన్స్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్,వాహనాల తనిఖీ ఏసిపి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసిపి వెంకటేశ్వర రెడ్డి,సిఐ జాన్ రెడ్డి, మరియు ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైనేజీల పూడికతీత పనులు చేపట్టిన సర్పంచ్



**రెంజల్, ఆగస్టు 14(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలోని ఎస్టీ, మైనార్టీ కాలనీలో గల డ్రైనేజీలను సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షురాలు లచ్చావార్ సుహాసినినితిన్ పూడిక తీయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత కొన్ని ఏండ్లుగా కాలనీలో గల మురికి కాలువలు చెత్త చెదారంతో పేరుకుపోయి కాలనీవాసుల రాకపోకలకు ఇబ్బందిగా మారిందన్న విషయాన్ని గమనించిన సర్పంచ్ కాలనీలో డ్రైనేజీలపై నిర్మించినటువంటి మెట్లు, మరియు బాత్రూంలను జెసిబి సహాయంతో తొలగించి డ్రైనేజీ లను పూడిక తీయించడం జరిగిందన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోలేని కాలనీలను ఇప్పుడున్న గ్రామపంచాయతీ సిబ్బంది అభివృద్ధి చేసేందుకు సిద్ధంగా ఉందని దానికి గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాలానివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంక్యుబేటర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-మొదటిపేజీ తరువాయి

తోడ్పాటు ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా అభివృద్ధి సామర్థ్యం ఉన్న మహిళా ఆధ్వర్యంలోని వ్యాపారాలను గుర్తించి, వాటికి అవసరమైన మార్గదర్శకత్వం, సాంకేతిక సహకారం, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం మరియు ఆర్థిక సదుపాయాలకు అనుసంధానం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే స్వయం సహాయక సంఘాల ద్వారా వివిధ రకాల వ్యాపారాలు నిర్వహిస్తున్న మహిళలు తమ అనుభవాలను మరింత మెరుగుపరుచుకుని, వ్యాపార నిర్వహణలో ఆధునిక పద్ధతులను అవలంబించడం ద్వారా తమ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం ఉందన్నారు. మహిళలు తయారు చేస్తున్న ఉత్పత్తులకు నాణ్యత, ప్యాకేజింగ్, బ్రాండింగ్ మరియు మార్కెటింగ్ అంశాల్లో తగిన ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విస్తృత మార్కెట్లను చేరుకోవచ్చని పేర్కొన్నారు.

**ఛాలెంజ్ ఫండ్ ద్వారా అవకాశాలు**

ఇంక్యుబేటర్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఛాలెంజ్ ఫండ్ ప్రచారం గురించి కూడా మహిళా వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించారు. అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వ్యాపారాలను మరింత విస్తరించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న మహిళలను గుర్తించడం నుంచి దరఖాస్తు చేసుకోవడం, అవసరమైన సమాచారం అందించడం, తదుపరి దశల్లో మార్గదర్శకత్వం అందించడం వరకు క్షేత్రస్థాయి సిబ్బంది చురుకైన పాత్ర పోషించాలని అధికారులు సూచించారు.

**బ్యాంకులతో సమన్వయం**

మహిళా వ్యాపారవేత్తలకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు బ్యాంకులు మరియు సంబంధిత ఆర్థిక సంస్థలతో సమన్వయం చేయాలని సూచించారు. వ్యాపార విస్తరణకు అవసరమైన ఆర్థిక వనరులను సక్రమంగా వినియోగించుకునేలా మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా మహిళా వ్యాపారవేత్తలకు సాంకేతిక పరిజ్ఞానం, మెంటరింగ్, ఆర్థిక సదుపాయాలు మరియు మార్కెట్ అవకాశాలను అనుసంధానం చేయడం ద్వారా వారి వ్యాపారాలను మరింత స్థిరమైన మరియు లాభదాయకమైన వ్యాపారాలుగా తీర్చిదిద్దేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

**మండల స్థాయి సిబ్బంది కీలక పాత్ర**

జిల్లాలోని అన్ని మండలాల్లో అర్హత కలిగిన మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి, వారికి కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యేకంగా ఏపిఎం లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా వ్యాపారవేత్తలను గుర్తించి, వారి వ్యాపారాల స్వభావం, అభివృద్ధి అవకాశాలు, అవసరాలను తెలుసుకుని తగిన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. ప్రస్తుతం విజయవంతంగా కొనసాగుతున్న మహిళా వ్యాపారాలను గుర్తించి, వాటిని ఇతర మహిళలకు ఆదర్శ వ్యాపారాలుగా పరిచయం చేయడం ద్వారా మరింత మంది మహిళలు వ్యాపార రంగంలోకి వచ్చేలా ప్రోత్సహించవచ్చని తెలిపారు.

**కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**

ఈ జిల్లా స్థాయి కార్యక్రమంలో డిఆర్డిఓ దామోదర్ రెడ్డి, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, డిపిఎం సాయిలు, బి ఐ టి ఎస్ సంస్థ మేనేజర్ వినోద్ కుమార్, జిల్లా ఇన్‌చార్జ్ శివ కుమార్, ఏపిఎం రాజేందర్ పాల్గొన్నారు.
అలాగే జిల్లాలోని అన్ని మండలాల ఎపిఎంలు లు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, మహిళా వ్యాపారవేత్తలు, ఎస్సీ ఆర్ పి సిబ్బంది. మరియు సంబంధిత అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా అందించనున్న మార్గదర్శకత్వం, వ్యాపార అభివృద్ధి అవకాశాలు మరియు మహిళా వ్యాపారవేత్తలకు అందుబాటులో ఉండే సహకారంపై అవగాహన కల్పించారు.

**మహిళా సాధికారతకు మరో ముందడుగు**

మహిళలు స్వయం సహాయక సంఘాల పరిధిలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించడంతో పాటు, వాటిని స్థిరమైన వ్యాపారాలుగా అభివృద్ధి చేసుకోవడం ద్వారా కుటుంబ ఆదాయం పెంచడంతో పాటు స్థానికంగా ఇతరులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని అధికారులు ఆకాంక్షించారు. మహిళా వ్యాపారవేత్తల సామర్థ్యాన్ని గుర్తించి, వారికి సరైన సమయంలో సరైన మార్గదర్శకత్వం మరియు అవసరమైన సహకారం అందించినట్లయితే గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని విజయవంతమైన మహిళా వ్యాపారాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి మహిళా వ్యాపారవేత్తకు ఇంక్యుబేటర్ కార్యక్రమం ద్వారా లభించే అవకాశాలు చేరేల క్షేత్రస్థాయి సిబ్బంది, బ్యాంకులు, ఇంక్యుబేటర్ భాగస్వామ్య సంస్థలు మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. మహిళా వ్యాపారవేత్తలు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించి, స్వయం ఉపాధితో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని కోరారు.

## స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**-- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15, 2026న కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఆగస్టు 15న ఉదయం 9:30 గంటలకు జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ ఔ అభివృద్ధి సలహాదారులు వి. హనుమంతరావు చే ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించి, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారని కలెక్టర్ వెల్లడించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా, ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సాధించిన పురోగతిని సమగ్రంగా తెలిపేలా ముఖ్య అతిథి ప్రసంగం నివేదిక తయారు చేస్తున్నట్టు చెప్పారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర్య సమరయోధులు, అధికారులు, విద్యార్థులు, యువత మరియు జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ఎరువుల యాప్‌పై అవగాహన కార్యక్రమం

**సదాశివనగర్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అమర్లబండ గ్రామంలో



ఎరువుల యాప్ వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఎరువుల బుకింగ్ విధానం, యాప్ ద్వారా ఎరువులను సులభంగా బుక్ చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించడం జరిగింది .రైతుల మొబైల్ ఫోన్లలో ఫర్టిలైజర్ యాప్ ఇన్స్టలేషన్ చేయించి యాప్ ద్వారా ఎలా ఎరువులు బుక్ చేసుకోవాలో ప్రత్యక్షంగా వివరించడం జరిగింది. ఎరువుల కోసం రైతులు ఎదురుకొనే సమస్యలను తగ్గించి బుకింగ్ ప్రక్రియ మరింత సులభతరం చేయడం ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్ యాప్ ఉద్దేశం అని తెలిచేయడం జరిగింది. అలాగే ఆయిల్‌పామ్ సాగు ప్రాధాన్యత, ప్రయోజనాలు, సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు (సబ్సిడీలు) మరియు ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు కలిగే ప్రయోజనాలపై వివరించడం జరిగింది. నీటి వసతి మరియు భూమి అనుకూలత ఉన్న రైతులు ఆయిల్ పామ్ పై ప్రభుత్వం ఇస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలియచేయండి జరిగింది. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు అంతర పంటలు గా కంది,, పెసర, మినుము సోయా సాగు చేసుకోవాలని తెలియచేయడం జరిగింది. జలసిరి కార్యక్రమం కింద చేపట్టే ఫార్మ్ పాండ్స్ (వ్యవసాయ కుంటలు), వాటి నిర్మాణం, ఉపయోగాలు మరియు రైతులకు కలిగే ప్రయోజనాల గురించి కూడా అవగాహన కల్పించాము . ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగనోళ్ల బాలరాజు మరియు ఉప సర్పంచ్ గంగాధర్,రైతులు మరియు వ్యవసాయ విస్తరణ అధికారి లిఖిత్ రెడ్డీ. పాల్గొన్నారు.

## సౌండ్ సిస్టం పరికరం అందజేసిన ఉప సర్పంచ్

## --జింజల్కర్ రవీందర్ రావు




**సదాశివనగర్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉప సర్పంచ్ జింజల్కర్ రవీందర్ రావు. విద్యార్థులకు సౌండ్ సిస్టం బహుకరించారు. బహుకరించిన ఉపసర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రార్థన సమయంలో క్రీడా ప్రోగ్రాంలలో డాన్స్ అండ్ సింగింగ్ అండ్ ప్రార్థన సమయాలలో ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గమనించి విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల అభిప్రాయాల మేరకు పాఠశాల కు సౌండ్ సిస్టం మైక్ అందజేయడం జరిగింది అన్నారు. సౌండ్ సిస్టం స్పీకర్ బాక్స్ సుమారు 12 వేల రూపాయలతో పోనివ్వడం నివ్వడం జరిగింది విద్యార్థుల భవిష్యత్తుకు మరెన్నో సహాయ సహకారాలు అందిస్తానన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయ బృందం ఉప సర్పంచ్ రవీందర్ రావు. ను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## హల్ద్వానీ ఘటనకు నిరసన

**-- కామారెడ్డిలో సత్యాగ్రహ దీక్ష**




**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** హల్ద్వానీ ఘటనకు నిరసనగా, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే సంఘీభావంగా కామారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డి జిల్లా డీసీసీ కార్యాలయంలో సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి , మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ ఐరేని సందీప్ కుమార్, కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహణ

**--పుస్తకం మనిషికి మంచి మిత్రుడు**

**--ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి.**




**సదాశివనగర్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల (మర్కల్ ) నందు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతదేశ గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్.శియాలి రామామృత రంగనాథన్ సేవలను స్మరించుకొన్నారు. 1892 ఆగస్ట్ 12న జన్మించారు.గ్రంథాలయ శాస్త్ర రంగం లో విశేష కృషి చేశారు. భారత దేశంలో గ్రంథాలయ మరియు సమాచార శాస్త్ర అభివృద్ధికి ఆయన చేసిన సేవల కారణంగా ఆయనను "ఫాదర్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ ఇన్ ఇండియా " గా గౌరవిస్తారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి. విద్యార్థులకు గ్రంథాలయ ప్రాముఖ్యత, పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలు, పోటీ పరీక్షలకు మరియు ఉన్నత విద్య కు గ్రంథాలయం అందించే సహకారం గురించి వివరించారు. పుస్తకం మనిషికి మంచి మిత్రుడని, నిరంతర పఠనం ద్వారా జ్ఞానం, ఆలోచనా శక్తి, సృజనాత్మకత మరియు వ్యక్తిత్వ వికాసం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ఎస్. కృష్ణవేణి, లైబ్రేరియన్ కవిత, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 24న ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా

**జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే మదన్మోహన్**

**70కి పైగా కంపెనీలు, 5,000 ఉద్యోగాలు**




**ఎల్లారెడ్డి, ఆగస్టు -14(ప్రజా జ్యోతి )** నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో మదన్ మోహన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ సోమవారం ఎల్లారెడ్డిలో మెగా జాబ్ మేళా నిర్వహించనునట్లు ఎమ్మెల్యే మదన్ మోహన అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాబ్ మేళా పోస్టర్‌ను ఎమ్మెల్యే మదన్ మోహన్ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ మెగా జాబ్ మేళాను పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జాబ్ మేళాలో 70కి పైగా ప్రముఖ కంపెనీలు పాల్గొననున్నాయని, 5,000కు పైగా ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. గత 10 సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో జాబ్ మేళాలను నిర్వహిస్తూ యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు. గతంలో తొలిసారిగా కామారెడ్డిలో టాటా జాబ్ మేళా నిర్వహించినప్పుడు యువత నుంచి విశేష స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఒక ఇంట్లో ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం మూడు పూటలా కడుపునిండా భోజనం చేస్తుంది అనే నినాదంతో నిరుద్యోగ యువతకు అండగా నిలుస్తున్నామని మదన్ మోహన్ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి నిరుద్యోగ యువతీ యువకుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అవసరమైన విద్యార్హతల ధ్రువపత్రాలు,బయోడేటాతో జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల మరియు గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం అందజేత

**-- ఎమ్మెల్యే మదన్మోహన్ రావు**



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** విద్యుత్ ప్రమాద బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఎల్లారెడ్డి నియోజకవర్గంలో విద్యుత్ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.5,00,000 ప్రమాద బీమా పరిహారంలో భాగంగా లబ్ధిదారులకు చెక్కులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అందజేశారు. ఈ సందర్భంగా లింగంపల్లి కలాన్‌కు చెందిన అల్లాపురం లక్ష్మి , మాచాపూర్‌కు చెందిన కొండా సునీత, సాతెల్లికి చెందిన ఎర్కల రవి, ప్రమాద బీమా చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. ప్రమాదవశాత్తు కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ, ఆర్థిక భరోసా కల్పించడం అభినందనీయమని ఎమ్మెల్యే తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో వారికి అండగా నిలవడం, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు.

# ప్రభుత్వ కళాశాలలపై తల్లిదండ్రుల్లో పెరుగుతున్న నమ్మకం



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన బోధన అందించడంతో పాటు ఉచితంగా అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తున్నామని జిల్లా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా నోడల్ ఆఫీసర్ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు, విద్యార్థుల విద్యా ప్రగతి, ప్రభుత్వ కళాశాలల్లో అందుతున్న సౌకర్యాలపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మాట్లాడుతూ.. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జిల్లాలో మొత్తం 3,746 వరకు నమోదయ్యాయని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల వైపు ఆసక్తి చూపుతున్నారని, తల్లిదండ్రుల్లో ప్రభుత్వ కళాశాలలపై నమ్మకం మరింత పెరుగుతోందని పేర్కొన్నారు. కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వొకేషనల్ విభాగంలో 295 మంది, జనరల్ విభాగంలో 663 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారని తెలిపారు. అలాగే కామారెడ్డి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వొకేషనల్ విభాగంలో 256 మంది, జనరల్ విభాగంలో 175 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు వివరించారు. ఇప్పటివరకు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 800 మందికి పైగా విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం సంతోషకరమైన విషయమని అన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రస్తావిస్తూ.. సుమారు 900 మంది విద్యార్థులు 500 నుంచి 600 మార్కుల మధ్య ఉత్తమ మార్కులు సాధించడం ప్రభుత్వ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలకు నిదర్శనమని షేక్ సలాం తెలిపారు. విద్యార్థుల ప్రతిభను మరింతగా వెలికితీసేందుకు అధ్యాపకులు ప్రత్యేక శ్రద్ధతో బోధన అందిస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందిస్తూ వారి చదువుకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని అన్నారు.

ప్రభుత్వ కళాశాలలపై విశ్వాసంతో తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నోడల్ ఆఫీసర్ షేక్ సలాం ప్రత్యేకంగా అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ కళాశాలల్లో అనుభవజ్ఞులైన, నాణ్యమైన అధ్యాపకులచే విద్యార్థులకు మంచి బోధన అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు, అధ్యాపకులు సమన్వయంతో పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని షేక్ సలాం ఆకాంక్షించారు.

ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్య పెరగడం, మంచి మార్కులు సాధిస్తున్న విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటం ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి సంకేతమని అధికారులు పేర్కొన్నారు.

## మంగ్లూర్ పాఠశాలకు దాత చేయూత.. 15 డెస్కుల అందజేత




**నిజాంసాగర్ ఆగస్టు 14 ప్రజాజ్యోతి** నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం చెన్న మధువని సాయి చరణ్ 15 డెస్కులను వితరణగా అందించారు. మండల విద్యాధికారి తిరుపతిరెడ్డి సమక్షంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యశ్వంత్‌కు డెస్కులను అప్పగించారు. విద్యార్థులు తరగతి గదుల్లో సౌకర్యవంతంగా కూర్చొని విద్యాభ్యాసం చేసేందుకు ఇవి ఎంతో ఉపయోగపడతాయని దాత తెలిపారు. పాఠశాలకు అవసరమైన డెస్కులను అందించి విద్యార్థులకు చేయూతనందించిన చెన్న మధువని సాయి చరణ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి దాతలు ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు, పంచాయతీ కార్యదర్శి రమ్యశ్రీ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా తిరంగా ర్యాలీ





**ఎల్లారెడ్డి, ఆగస్టు 14(ప్రజా జ్యోతి )** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో బీజేపీ నాయకులు భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని రామాలయం నుండి ప్రారంభమై గాంధీ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు సాగింది. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకుని "భారత్ మాతా కీ జై", "వందేమాతరం" నినాదాలు అంటూ ద్విచక్రవాహనంపై ర్యాలీ చేపట్టారు. అనంతరం పట్టణంలోని పలు దుకాణదారులకు జాతీయ జెండాలను పంపిణీ చేశారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యమని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మర్రి బాలకిషన్, జిల్లా నాయకులు మాజీ సర్పంచ్ బత్తిని దేవేందర్, పట్టణ అధ్యక్షులు ఏడీ రాజేష్, మండల అధ్యక్షులు పెద్దేడ్ల నర్సింలు, సాయిరెడ్డి, అశోక్, కాశినాథ్, సత్యం, శివ, రాజు, సాయిలు, సర్చేంద్ శ్రీనివాస్, తులసి, బబ్లు కౌశిక్, ఎస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 'మార్క్సిస్ట్ చరిత్రకారుడు' సుమిత్ సర్కార్

-- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** ఆధునిక చరిత్ర రచనలో అందెవేసిన ప్రముఖ 'మార్క్సిస్ట్ చరిత్రకారుడు' సుమిత్ సర్కార్ తన 87 ఏళ్ల వయసులో ఈ ఆగస్టు 13 నాడు మరణించడం కడు విషాదకరం. చరిత్ర నేపథ్యం ఉన్న కుటుంబంలో కలకత్తాలో సుమిత్ సర్కార్ 1939 లో జన్మించారు. ఆయన తండ్రి సుశోభన్ చంద్ర సర్కార్ ప్రఖ్యాత చరిత్రకారుడు. సుశోభన్ చంద్ర సర్కార్ ప్రెసిడెన్సీ కళాశాల, కలకత్తా విశ్వవిద్యాలయం మరియు జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయంలో చరిత్ర బోధకులుగా పనిచేశారు. సుమిత్ సర్కార్ చారిత్రక నేపథ్యం ఉన్న కుటుంబంలో పెరగడం మూలంగా చిన్ననాటి నుండే చారిత్రక అవగాహనను పెంపొందించుకున్నారు. అదేవిధంగా సుమిత్ సర్కార్ మరో చరిత్ర ప్రొఫెసర్ అయిన తనికా సర్కార్‌ను వివాహం చేసుకోవడం తద్వారా వారి కుటుంబం మొత్తం చరిత్రతో సహా సంబంధాలను కలిగి ఉండి సరికొత్త చరిత్రని లిఖించింది. సుమిత్ సర్కార్ కుటుంబంలో మొదటగా ఆధునిక, ఉదారవాద సామాజిక - మత సంస్కరణల సంప్రదాయం ఉండేది. కాని క్రమంగా ఆయన తండ్రి సుశోభన్ చంద్ర సర్కార్ అనుసరించిన వామపక్ష ప్రభావం క్రమంగా ఆ కుటుంబంలో బలంగా కొనసాగింది. సుమిత్ సర్కార్ కలకత్తాలోని ప్రెసిడెన్సీ కళాశాలలో చరిత్రలో బి.ఏ (ఆనర్స్) పూర్తి చేసిన పిదప కలకత్తా విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ మరియు పిహెచ్.డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. ఆ తర్వాత ఆ కలకత్తా విశ్వవిద్యాలయంలోనే ఆయన బోధించారు. సుమిత్ సర్కార్ 1974 నుండి 2004 వరకు ఢిల్లీ విశ్వవిద్యాలయంలో బోధించి విద్యార్థులను చరిత్ర పట్ల ఎంతగానో ప్రభావితం చేశారు. సుమిత్ సర్కార్ అమెరికా మరియు యూరప్‌లోని అనేక ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. బెంగాల్ పునరుజ్జీవనం, ఆధునిక ఐరోపా చరిత్ర, చరిత్ర రచన మరియు రాజకీయ ఆలోచనపై సుమిత్ సర్కార్ రచనలు చేశారు. ఆయన రచనలలో 1973 లో ప్రచురితమైన 'ది స్వదేశీ మూమెంట్ ఇన్ బెంగాల్' (1903-1908) గ్రంథం మైలురాయిగా నిలిచిపోవడనే కాకుండా ఆధునిక భారతదేశ చరిత్రకారుడిగా ఆయనకు కీర్తిని తెచ్చిపెట్టింది. ఈ గ్రంథం బెంగాల్‌లోని జాతీయవాద ఉద్యమంపై ప్రముఖ గ్రంథంగా నిలిచిపోయింది. సుమిత్ సర్కార్ రాసిన 'మోడరన్ ఇండియా' (1885-1947) విద్యార్థులలో విస్తృతంగా ఉపయోగించబడే పాఠ్యపుస్తకంగా నిలిచింది. ఈ గ్రంథం ద్వారా శ్రామిక ప్రజల చైతన్యాన్ని ప్రజా పోరాటాల దిశగా మళ్లించడానికి కృషి చేశారు. అలాగే 'రైటింగ్ సోషల్ హిస్టరీ' (1998) మరియు మిడిల్ క్లాస్ లీడర్‌షిప్ ఇన్ లేట్ కలోనియల్ ఇండియా: ప్రాబ్లమ్స్ అండ్ పర్స్పెక్టివ్స్ ఆఫ్ ఎ హిస్టరీ ఫ్రమ్ బిలో' మొదలైన ప్రముఖ గ్రంథాలు ఆయన రచించారు. సుమిత్ సర్కార్ తన భార్య తనికా సర్కార్‌తో కలిసి 'విమెన్ అండ్ సోషల్ రిఫార్మ్ ఇన్ మోడరన్ ఇండియా: ఎ రీడర్' (2007) మరియు 'క్యాస్ట్ ఇన్ మోడరన్ ఇండియా' (2013) పుస్తకాలకు సహ-సంపాదకత్వం వహించారు. సుమిత్ సర్కార్ రచనలు వివిధ సామాజిక సమూహాలు, వర్గాలు మరియు ప్రజా ఉద్యమాల అనుభవాల ద్వారా వలసవాదం, జాతీయవాదం మరియు స్వాతంత్ర్య ఉద్యమాన్ని పరిశీలించడంలో ప్రముఖంగా నిలిచాయి. ఆ రకంగా విస్తృత సమూహాలను, సామాజిక పరిస్థితులను కూడా పరిగణనలోకి తీసుకొని జాతీయవాదంపై ఆయన చేసిన కృషి అనన్యసామాన్యం. జాతీయవాదం, స్వాతంత్ర్య ఉద్యమ సామాజిక చరిత్రపై సుమిత్ సర్కార్ చేసిన కృషి చరిత్ర పరిశోధకులకు ఎంతగానో దోహదపడుతూనే ఉంది. మార్క్సిస్ట్ చరిత్రకారుడిగా విస్తృతంగా పేరుగాంచిన సుమిత్ సర్కార్ 'రాజకీయ మార్పుల వెనుక ఉన్న సామాజిక శక్తులపై' ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ఆ రకంగా ఆయన ఆలోచనల్లో సామాజిక మార్పు చాలా స్పష్టంగా కనిపిస్తుంది. 'ఎస్సేస్ ఆఫ్ ఎ లైఫ్‌టైమ్' అనే గ్రంథంలో అణగారిన వర్గాల జీవితాలను సుమిత్ సర్కార్ స్పృశించారు. ఆయన సబాల్టర్న్ స్టడీస్ కలెక్టివ్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరుగా కొనసాగారు. ఆర్థిక వ్యవస్థకు భిన్నంగా సంస్కృతి, భావోద్వేగాలను లోతుగా పరిశోధించే అరుదైన మార్క్సిస్ట్ చరిత్రకారులలో సుమిత్ సర్కార్ ఒకరుగా నిలిచారు. అంతిమంగా ఆయన ఆధునిక భారత చరిత్ర రచనలో నిరుపమాన సేవ చేశారు. ఫాసిస్ట్ శక్తులు సృష్టించే చరిత్ర వక్రీకరణలను ఆయన రచనలు తిప్పికొట్టాయి. సుమిత్ సర్కార్ 2003 లో ఇండియన్ హిస్టరీ అండ్ కల్చర్ సొసైటీ నుండి సరిత్ చటర్జీ మెమోరియల్ అవార్డ్ స్వీకరించారు. 2004 లో పొందిన రవీంద్ర పురస్కారాన్ని ఆయన 2007 లో వెనక్కి ఇచ్చారు. సుమిత్ సర్కార్ 'అత్యంత దయగల మానవుడు. ఆయన యువత భావాలకు అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చేవారు'. అంతిమంగా సుమిత్ సర్కార్ మరణం చారిత్రక పరిశోధనకు మరియు ప్రపంచ ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు. ఈ సందర్భంగా నేను ఆయనకు 'వినమ్ర నివాళు లు' అర్పిస్తున్నాను.

## బెదిరింపులతో డబ్బుల వసూళ్లు.

**కామారెడ్డి టౌన్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)**

ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలతో పాటు ఆత్మహత్యకు ప్రేరేపణ కేసులో ఇద్దరిని కామారెడ్డి పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ వెల్లడించారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ క్రైం నంబర్ 693/2024లో చేపూరి శిరీష ఆత్మహత్యకు సంబంధించిన కేసు దర్యాప్తులో పలు కీలక అంశాలు వెలుగులోకి వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం, జీతం, సర్వీస్‌కు సంబంధించిన వివరాలను ఆ× ద్వారా సేకరించి, వాటిని ఆధారంగా చేసుకుని ఉద్యోగం కోల్పోయేలా చేస్తామని బెదిరింపులకు పాల్పడినట్లు దర్యాప్తులో ఆధారాలు లభించాయని పేర్కొన్నారు. డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మృతురాలిని మానసికంగా వేధించినట్లు వెల్లడైందని, దీంతో కేసును ఆత్మహత్యకు ప్రేరేపణ కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఆ2 ఇందూరి సిద్దా గౌడ్, ఆ3 లాండే భాస్కర్లను ఆగస్టు 13న కామారెడ్డి ప్రాంతంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో నేరానికి సంబంధించిన కీలక విషయాలను వారు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం నిందితులను కామారెడ్డి గౌరవ న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు డీఎస్పీ మధుసూదన్ తెలిపారు.

**ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం..**

దర్యాప్తులో భాగంగా నిందితులు తమను ప్రెస్ రిపోర్టర్లుగా పరిచయం చేసుకుని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారులు, రియల్ ఎస్టేట్ రంగానికి చెందిన వ్యక్తులను లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు తెలిపారు. తమపై ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని, అధికారులకు ఫిర్యాదులు చేస్తామని, ఉద్యోగాలు పోయేలా చేస్తామని బెదిరిస్తూ డబ్బులు డిమాండ్ చేసినట్లు ఆధారాలు లభించాయని పేర్కొన్నారు. ఇలాంటి బెదిరింపులు, డబ్బుల వసూళ్లకు సంబంధించి కామారెడ్డి, యల్లారెడ్డి, దోమకొండ, గాంధారి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో గతంలోనూ పలు కేసులు నమోదైనట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్న కేసులోనూ ఇదే తరహా విధానాన్ని ఉపయోగించి మృతురాలిపై ఒత్తిడి, బెదిరింపులు, మానసిక వేధింపులకు పాల్పడినట్లు వెల్లడైందని పేర్కొన్నారు.

**బెదిరింపులకు పాల్పడితే కఠిన చర్యలు**

ప్రెస్ రిపోర్టర్లమని చెప్పుకుని వ్యక్తులను బెదిరించడం, ప్రతికూల వార్తలు ప్రచురిస్తామని భయపెట్టడం, అధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేయడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని పోలీసులు స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలకు సంబంధించి ఎవరైనా బాధితులు ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజలు కూడా బెదిరింపులకు భయపడకుండా చట్టపరమైన మార్గంలో పోలీసులను ఆశ్రయించాలని కోరారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తులో వెలుగులోకి వచ్చే ఇతర అంశాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ మధుసూదన్ తెలిపారు.

## ఎల్ నీలో ప్రభావాన్ని అదిగమించేందుకు పలు సూచనలు

-మొదటిపేజీ తరువాయి

తగ్గదని, ఎక్కువ ఆదాయం కూడా వచ్చే అవకాశం కూడా ఉందని తెలిపారు. కూరగాయల సాగును ప్రోత్సహించాలని, వాటికి మార్కెట్లో మంచి ధరలు లభించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి జిల్లాలో అత్యవసర ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని, అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆగస్టు 17 సోమవారం నుండి మండల కేంద్రంలోని ఏంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని, మండల అధికారులందరూ ఈ మండల ప్రజావాణిలో పాల్గొని వచ్చే దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడుతూ... వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలో సర్పంచ్, అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి వరి కాకుండా ఇతరత్ర పంటలు వేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు సీరియస్ పనిచేయాలని, ఎల్ నీ నో ప్రభావం ఎక్కువగా ఆగస్టు ఆఖరు వారం నుండి సెప్టెంబర్, అక్టోబర్ మాసం లో తీవ్రంగా ఉంటుందని రైతులు పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. మండల ప్రజావాణి కి సంబంధించి మండల పరిషత్ కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని జెడ్పి సీఈఓ ను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. జెడ్పిసిఈఓ చందర్, డిఎచ్ఓ జ్యోతి, డిఏఓ మోహన్ రెడ్డి, సిపిఓ రఘునందన్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం

-- ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 14 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలు, వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తాసిల్దార్, ఎంపీడీవో పంచాయతీరాజ్ శాఖ ఏఈ, డి ఈ, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, విద్యాశాఖ, బిసి సంక్షేమ శాఖ, బీసీ వెల్ఫేర్ హాస్టళ్లు, గురుకుల హాస్టళ్ల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, పంచాయతీ అభివృద్ధి పనులు, విద్యుత్ సమస్యలు, విద్యా సంస్థలు, హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగవంతం చేసి, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు, శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే మదన్ మోహన్ అధికారులకు సూచించారు.

## గ్రేటర్ పోరులో పార్టీలు...

**హైదరాబాద్ :** తెలంగాణలో అధికార, ప్రతిపక్ష పార్టీలు సంస్థాగతంగా బలోపేతం కావడంపై దృష్టి పెట్టాయి. త్వరలోనే గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పార్టీలు సంస్థాగతంగా బలోపేతం కావాలని నిర్ణయించడం గమనార్హం. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఇదే వ్యూహంతో ముందుకు సాగుతున్నాయి. వాస్తవానికి.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు క్షేత్రస్థాయిలో బలంగానే ఉన్నాయన్న వాదన ఉంది. బీజేపీకి మాత్రమే హైదరాబాద్ సహా.. కొన్ని జిల్లాల్లో బలం ఉన్నా.. రాష్ట్ర వ్యాప్తంగా వెనుకబడే ఉంది బీజేపీ సంస్థాగతంగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ముఖ్యంగా పార్టీ పెద్దలు.. వచ్చే ఎన్నికల్లో తెలంగాణను దక్కించుకునేందుకు రెడీగా ఉన్నారు. కానీ, క్షేత్రస్థాయిలో వారి అంచనాలకు అనుగుణంగా కార్యకర్తలు బలోపేతం కావడం లేదు. పార్టీ నాయకుల మధ్య కూడా సఖ్యత కనిపించడం లేదు. ఈ పరిణామాలను సరిదిద్దుకునేందుకు బీజేపీ సంస్థాగతంగా బలోపేతం కావడంపై దృష్టి పెట్టింది. ఈ మేరకు పార్టీ చీఫ్ రామచందర్‌రావు.. చర్యలు చేపట్టారు. ఇక, సంస్థాగతంగా బాగానే ఉన్న కాంగ్రెస్, బీఆర్ఎస్ లు కూడా.. ఈదిశగానే అడుగులు వేయడం ఏంట నేది చర్చకు దారితీస్తోంది. దీనికి ప్రధానంగా ఒకపార్టీపై మరో పార్టీ చేసుకుంటున్న విమర్శలు.. వేసుకుం టున్న నిందలే కారణమని అంటున్నారు పరిశీలకులు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని, కేసీఆర్ తీసుకువచ్చిన పథకాలను కూడా నీరు గారుస్తోందని, రైతులు ఉసూరుమంటున్నారని.. బీఆర్ఎస్ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న విషయం తెలిసిందే. దీని నుంచి తమను కాపాడుకునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోంది. ఇక, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం.. ముఖ్యంగా మాజీ సీఎం, బీఆర్ఎస్ అధిపతి కేసీఆర్ కేంద్రంగా సాగుతున్న విమర్శలకు అడ్డుకట్ట వేయాలన్నది బీఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇక, ఉమ్మడి సమస్యల విషయానికి వస్తే.. క్షేత్రస్థాయిలో చిన్నా చితకా పార్టీల ఆవిర్భావం.. వాటి వల్ల తమ ఓటు బ్యాంకు ప్రభావితమయ్యే పరిస్థితిని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు లెక్కలు వేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు.. క్షేత్రస్థాయి కార్యకర్తలను కాపాడుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. ఈ క్రమంలోనే సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టాయి

## శ్రీ వారిని దర్శించుకున్న మానసా వారణాసి

**తిరుపతి :** టాలీవుడ్ హీరోయిన్ మానసా వారణాసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆమె ప్రదక్షిణలు చేస్తుండగా కొందరు భక్తులు ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. దీంతో కాస్త ఇబ్బందికి గురైన ఆమె పరుగులు పెట్టారు. అయినా, కొందరు భక్తులు వదలకుండా సెల్ఫీల కోసం హీరోయిన్‌ను వెంబడించారు. చివరకు పరుగు పరుగున కారు వద్దకు చేరుకున్నా కూడా వదలలేదు. ఇబ్బందిగా ఫీల్ అయినా అడిగిన వారందరికీ సెల్ఫీలు ఇచ్చారు మానసా వారణాసి. ప్రస్తుతం ఈ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కొందరు ఫ్యాన్స్ తీరుపై నెటిజన్స్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయానికి ప్రశాంతత కోసం వస్తారని... సెలబ్రిటీలను సెల్ఫీల కోసం ఇలా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదంటూ కామెంట్స్ చేస్తున్నారు. కొందరు వ్యక్తిగత భద్రత నియమించుకుంటే బెటర్ అని అంటున్నారు. తెలంగాణకు చెందిన హీరోయిన్ మానసా వారణాసి మోడల్‌గా కెరీర్ ప్రారంభించారు. 2020లో ఫెమినా మిస్ ఇండియా అందాల కిరీటాన్ని అందుకున్నారు. ఆ ఫేమ్‌తో సినిమాల వైపు అడుగులు వేశారు. 2024లో 'దేవకీ నందన వాసుదేవ' మూవీతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చారు. ఈ ఏడాది కపుల్ ఫ్రెండ్లీ మూవీతో మంచి హిట్ అందుకున్నారు. ప్రస్తుతం వరుసగా మూవీస్ చేసేందుకు రెడీ అవుతున్నారు.

## విషసర్పం కాటుతో యువకుడి మృతి



**గాంధారి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** విషసర్పం కాటుతో ఓ యువకుడు మృతి చెందిన ఘటన గాంధారి మండలంలోని ముదేల్లి గ్రామంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. ముదేల్లి గ్రామానికి చెందిన ఒల్లెపు శ్రీనివాస్ (27), తండ్రి పోచయ్య, రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా విషసర్పం కుడి మోచేయిపై కాటు వేసింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. శ్రీనివాస్‌ను పనికి పిలిచేందుకు వచ్చిన రాములు.. అతడి పక్క నుంచి పాము వెళ్తుండటాన్ని గమనించి గ్రామ సర్పంచ్ లక్ష్మణ్‌కు సమాచారం అందించారు. అనంతరం సర్పంచ్ ఈ విషయాన్ని మృతుడి భార్య ప్రత్యూషకు తెలియజేశారు. ఆమె శుక్రవారం ఉదయం గ్రామానికి చేరుకుని భర్త మృతదేహాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు ఏఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## స్వాతంత్ర్య సమరయోధుడి గౌరవానికి గ్రామం గర్వం

కామినేని వెంకటప్పయ్య సేవలకు చారిత్రక గుర్తింపు

-- 1972లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామర పత్రం అందజేత






**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:** బీర్కూర్ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కామినేని వెంకటప్పయ్య సేవలను గ్రామ ప్రజలు గర్వంగా స్మరించుకుంటున్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఆయన, అనంతరం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో పనిచేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం, 1972లో అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ చేతుల మీదుగా తామర పత్రాన్ని అందజేసి గౌరవించింది. ఈ అరుదైన గుర్తింపు కిష్టాపూర్ గ్రామానికే గర్వకారణంగా నిలిచింది. విద్య, ఉపాధి, సామాజిక న్యాయం తదితర రంగాల్లో ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. ఆయన సేవలను గ్రామ ప్రజలు ఇప్పటికీ గర్వంగా గుర్తుచేసుకుంటున్నారు. ఇలాంటి మహనీయుల త్యాగాలు, సేవలను భవిష్యత్ తరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యత అని స్థానికులు పేర్కొంటున్నారు. కామినేని వెంకటప్పయ్య చూపిన సేవా మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వారు తెలిపారు.

## ఎల్లారెడ్డిలో ఏబీవీపీ నాయకులు నిరసన






**ఎల్లారెడ్డి, ఆగస్టు -14(ప్రజా జ్యోతి )** అనుమతులు లేకుండా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏబీవీపీ నాయకులు రోడ్డుపై బైటయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ..కామారెడ్డి జిల్లాలోని అనేక ప్రైవేటు పాఠశాలలు ఎన్‌ఓసీ, మున్సిపల్ అనుమతులు, ఫైర్ సేఫ్టీ పర్మిషన్లు లేకుండానే నడుస్తున్నాయని, ఈ విషయంపై పలుమార్లు జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందన లేదని ఏబీవీపీ నాయకులు ఆరోపించారు. జిల్లా విద్యాధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని, ఇకనైనా నిద్ర వదిలి తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల భద్రత దృష్ట్యా అనుమతులు లేని పాఠశాలల గుర్తింపును వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున డీఈఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు రాజశేఖర్, కౌశిక్, వెంకటేష్, సాయి తేజ, చరణ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెవాడలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**ఎల్లారెడ్డి, ఆగస్టు -14(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి మండలంలోని రేపల్లెవాడ గ్రామంలో శుక్రవారం లింగారెడ్డిపేట్ బస్తీ దవాఖాన ఆధ్వర్యంలో మాత్తమల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శరత్ కుమార్ ఆదేశాల మేరకు గ్రామస్తులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు సాధారణ వైద్య పరీక్షలు, రక్తపోటు, షుగర్ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ప్రజలకు వివిధ అనారోగ్యాల గురించి అవగాహన కల్పించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. మహిళలు, వృద్ధులు, పాల్గొన్నారు. వైద్య సిబ్బంది అందరికీ సక్రమంగా పరీక్షలు చేసి తగిన సలహాలు ఇచ్చారు. అనంతరం ఈ శిబిరాన్ని ఎంఎల్ హెచ్ పీ శివ పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిత సాయిరాం, వైద్య సిబ్బంది,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటల్లో చీడపీడలపై పరిశీలన





**గాంధారి, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని సర్వాపూర్ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు వరి పొలాలను పరిశీలించారు. మండల వ్యవసాయ అధికారి రాజా లింగం ఆధ్వర్యంలో ఏఈఓలు, రైతులతో కలిసి పొలాలను సందర్శించి పంట పరిస్థితిని పరిశీలించారు. వరి పంటలో చీడపీడల ఉనికిని గుర్తించి, వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలను రైతులకు వివరించారు. అనంతరం సర్వాపూర్ రైతు వేదిక వద్ద రైతులకు ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యాప్ ద్వారా వ్యవసాయానికి సంబంధించిన సమాచారాన్ని తెలుసుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

# ఇవాళ్టి నుంచి స్మార్ట్ సెక్యూరిటీ కార్డు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ఒక చారిత్రాత్మక మార్పునకు సిద్ధమైంది. రాష్ట్రంలో ఉన్న ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టం చేస్తూ, నకిలీ కార్డుల బెడదను శాశ్వతంగా తొలగించేందుకు ప్రభుత్వం 'స్మార్ట్ సెక్యూరిటీ కార్డు'ను తీసుకొచ్చింది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశం ఏంటంటే, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఉచిత రేషన్ బియ్యం క్షేత్రస్థాయిలో ఉన్న నిజమైన నిరుపేద కుటుంబాలకు మాత్రమే అందాలి. గతంలో ఉన్న పేపర్ ఆధారిత లేదా సాధారణ ప్లాస్టిక్ కార్డుల స్థానంలో ఇప్పుడు అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఈ స్మార్ట్ కార్డులు పంపిణీకానున్నాయి. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈ వినూత్న కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే అధికారిక పతాకవిష్కరణ వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్డులను లబ్ధిదారులకు స్వయంగా అందజేసి పథకాన్ని ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా పాల్గొననున్నారు. తొలి విడతలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు కార్డులు ఇచ్చి, తదుపరి దశలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పంపిణీ చేసేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ కొత్త రేషన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ఇది చూడటానికి ఆధునిక డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంకు ఏటీఎం కార్డు మాదిరిగానే ఉంటుంది. కార్డుపై ఎడమవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కుడివైపు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రాలు ముద్రించారు. కార్డుపై రేషన్ కార్డు నెంబర్, కుటుంబ యజమాని పేరు, చౌకధరల దుకాణం సంఖ్య, గ్రామం, మండలం, జిల్లా, ఇంటి చిరునామా వివరాలు స్పష్టంగా ఉంటాయి. కార్డుల్లో కుటుంబ యజమానిగా మహిళల పేర్లనే ముద్రించడం ఒక కీలక అంశం.




సాధారణ వ్యక్తులు ఈ కార్డును జిరాక్స్ చేయడం లేదా క్లోనింగ్ చేయడం అసాధ్యం అయ్యేలా, బ్యాంకు నోట్లు, పాస్‌పోర్టుల్లో వాడే అత్యంత శక్తివంతమైన సెక్యూరిటీ టెక్నాలజీని ఇందులో పొందుపరిచారు. కార్డుపై ఉన్న గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అనే అక్షరాలు సాధారణ ప్రింటింగ్‌లా కాకుండా కొంచెం ఉబ్బెత్తుగా ఉంటాయి. కార్డును చేతితో తడిమినప్పుడు ఈ స్పర్శ స్పష్టంగా తెలుస్తుంది. ఇది దృష్టి లోపం ఉన్నవారు కూడా కార్డు అసలైనదో కాదు గుర్తించడానికి ఉపయోగపడుతుంది.

కార్డుపై అత్యంత సూక్ష్మ పరిమాణంలో అక్షరాలను ముద్రించారు. వీటిని కేవలం భూతద్దం లేదా మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే చూడగలం. ఈ అక్షరాలను డిజిటల్ స్కానర్లు కాపీ చేయలేవు. ఒక వేళ ఎవరైనా జిరాక్స్ తీయడానికి ప్రయత్నిస్తే, ఆ భాగం మసకగా లేదా కేవలం ఒక గీతలా మారిపోతుంది.

ప్రతి కార్డు వెనుక భాగంలో ఒక ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఇందులో లబ్ధిదారుడి కుటుంబ సభ్యుల పూర్తి వివరాలు, సీరియస్ నంబర్, డిజిటల్ ఐడీ భద్రంగా ఉంటాయి. ఈ సమాచారాన్ని కేవలం పౌరసరఫరాల శాఖ సాఫ్ట్‌వేర్ మాత్రమే చదవగలదు. దీని వల్ల డేటా భద్రతకు ఎటువంటి ధోకా ఉండదు.

కార్డుపై సాధారణ కంటికి కనిపించని ఒక రహస్య గుర్తు ఉంటుంది. దీనిని అతినీలిలోహిత కాంతి కింద ఉంచినప్పుడు మాత్రమే ప్రభుత్వం చిహ్నం వెలుగులతో కనిపిస్తుంది. తనిఖీ అధికారులు కార్డును వేగంగా వెరిఫై చేయడానికి ఇది సహాయపడుతుంది.

కార్డును కాంతికి లేదా వెలుతురుకు ఎదురుగా ఉంచి చూసినప్పుడు కార్డు లోపలి పొరల్లో ముద్రించిన తెలంగాణ ప్రభుత్వ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది.

తెలంగాణ ప్రభుత్వ అధికారిక ముద్రితతో కూడిన త్రీడీ హోలోగ్రామ్ కార్డుపై అతికించి ఉంటుంది. దీనిని తీసి వేరొక కార్డుకు మార్చడానికి లేదు.

నిర్దిష్ట కోణంలో చూసినప్పుడు మాత్రమే ఒరిజినల్ లేదా గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ అనే పదాలు కనిపించేలా రెండు చిత్రాలను పొందుపరిచారు.

కార్డు జారీ చేసే అధికారి అయిన పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిజిటల్ సంతకాన్ని కార్డుపై అధికారిక ముద్రగా పొందుపరిచారు.

కార్డు అంచుల్లో, లోపలి భాగంలో సంక్లిష్టమైన పేట్రన్ ఉపయోగించారు. ఇవి కార్డు ప్రామాణికత పెంచుతాయి.

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ స్మార్ట్ కార్డులు రాష్ట్ర సంక్షేమ రంగంలో ఒక కీలక మైలురాయిగా నిలవనున్నాయి. అయితే లబ్ధిదారుల తమ కార్డులపై ఉన్న క్యూఆర్ కోడ్ లేదా హోలోగ్రామ్ దెబ్బతినకుండా జాగ్రత్త వహించాలి. కార్డు పోయినా లేదా ఇతర మార్పుల కోసం నేరుగా మీ సేవ లేదా తహసీల్దార్ కార్యాలయాన్ని మాత్రమే సంప్రదించాలి

## బతికుండగానే భర్త డెత్ సర్టిఫికెట్ తీసుకున్న భార్య

**విజయవాడ :** వితంతు పింఛన్ కోసం ఓ భార్య బతికున్న తన భర్త పేరు మీదే డెత్ సర్టిఫికెట్ తీసుకుంది. అయితే, ఈ విషయం బతికున్న భర్తకు తెలియడం.. అధికారుల వరకూ ఈ విషయం వెల్లడంతో ఖంగుతిన్నారు. అసలు భర్త ఎలా చనిపోయాడో చెప్పాలంటూ ఓ ఆరు ప్రశ్నలతో కూడిన నోటీసులను భార్యకి అధికారులు అందజేశారు. దాంతో చేసిన తప్పును ఆమె ఒప్పుకోక తప్పలేదు. అయితే, దీన్ని సీరియస్‌గా తీసుకున్న అధికారులు ఆమెపై కేసు నమోదు చేయాలంటూ పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. ఈ ఘటన కృష్ణా జిల్లా పెనమలూరులో తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. సమాజం రోజురోజుకూ దారుణంగా మారిపోతుంది. మనకు కావాల్సిన దాని కోసం జనాలు ఎంతకైనా తెగిస్తున్నారు. ఇక్కడో భార్య వితంతు పింఛన్ కోసం భర్త బతికుండగానే డెత్ సర్టిఫికెట్ తీసుకుంది. భార్యే వచ్చి తన భర్త చనిపోయాడు అనడంతో అధికారులు కూడా మరణ ధ్రువీకరణ పత్రం అందించారు. అయితే, చివరకు ఆ భర్త వచ్చి నేనెక్కడ చనిపోయానంటూ అధికారులను అడగడం.. క్రాస్ వెరిఫికేషన్ చేయడంతో ఆ భార్య చేసిన పని బయటపడింది. కృష్ణా జిల్లా పెనమలూరులోని కానూరు శివాలయం రోడ్డులో నివసించే యర్రంశెట్టి రమాదేవి, మురళీకృష్ణ భార్యభర్తలు. రమాదేవి తన భర్త మురళీకృష్ణ మరణించాడు అంటూ తాడిగడప పురపాలికలో మరణ ధ్రువీకరణ పత్రం కోసం అర్జీ పెట్టుకున్నారు. అక్కడి అధికారులు కూడా భార్యే వచ్చి అర్జీ చేసుకోవడంతో సర్టిఫికెట్ కూడా ఇచ్చారు. అయితే ఈ వ్యవహారం భర్త మురళీకృష్ణకు ఇటీవలే తెలియడంతో అతను అధికారులకు విషయం చెప్పాడు.

# తెలంగాణకు జనసేన ముఖ్యమంత్రి!

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో జనసేన పాత్రపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న పార్టీలకు ప్రత్యామ్నాయంగా జనసేన ఎదిగే అవకాశాలు ఉన్నాయని, వచ్చే మున్సిపల్, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు సూచించారు. తెలంగాణ రాజకీయాల్లో జనసేన భవిష్యత్తుపై రాజాసింగ్ ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 2014 నుంచి తెలంగాణ రాజకీయాల్లో శూన్యత నెలకొందని, జనసేన ఆ శూన్యతను భర్తీ చేసే అవకాశాలు ఉన్నాయని రాజాసింగ్ వ్యాఖ్యానించారు తెలంగాణలో బీజేపీ, జనసేన పొత్తు ఉండదంటూ బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు రామచంద్రరావు ఇటీవల ప్రకటన చేసిన నేపథ్యంలో తాజాగా రాజాసింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తెలంగాణలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు ఆదరణ ఉందని, జనసేన పార్టీకి మద్దతు పెరుగుతోందని రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా అత్యంత కీలక పరిణామానికి దారితీసే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. రాజాసింగ్ ఏ ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు చేశారనేది స్పష్టంగా తెలియకపోయినా, తెలంగాణ రాజకీయాల్లో జనసేనను ఓ వర్గం కోరుకుంటుంది అనే సంకేతాలు అందుతున్నాయని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు తెలంగాణలో జనసేన బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలని తాను కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్ అవుతున్నాయి. హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలతోపాటు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులను పోటీకి పెట్టేలా జనసేనాని ఇప్పటి నుంచే ప్రణాళికలు రచించాలని రాజాసింగ్ కోరారు. ఇదే సమయంలో ఆయన తెలంగాణ రాజకీయాల్లో



క్రియాశీలంగా ఉన్న అధికార కాంగ్రెస్, ప్రతిపక్షంలోని బీఆర్ఎస్, బీజేపీపైనా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రధానంగా పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేసిందని రాజాసింగ్ ఆరోపించారు. అదే సమయంలో బీజేపీలో పరిస్థితులు ఏమంత బాగా లేవని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వల్ల పెద్దగా ఒరిగిందేమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన గట్టిగా పనిచేస్తే తెలంగాణలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని సంచలన విశ్లేషణ చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను చూసిన జనాలు విసిగిపోయారని, బీజేపీ అంతర్గత రాజకీయాలు వల్ల అధికారంలోకి వచ్చే అవకాశం లేదని రాజాసింగ్ విశ్లేషించారు. ప్రస్తుతం ఈ అంశంపైనే ఎక్కువ చర్చ జరుగుతోందని, తన అంచనాల ప్రకారం వచ్చే ఎన్నికల్లో జనసేన ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయని రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా విస్తృత చర్చకు దారితీస్తున్నాయి. గత ఎన్నికల్లో బీజేపీ టికెట్ పై పోటీ చేసిన రాజాసింగ్ గత ఏడాది ఆ పార్టీకి రాజీనామా చేశారు. హిందుత్వవాదిగా ముద్రపడిన ఆయన తాజాగా చేసిన వ్యాఖ్యలతో జనసేనాని పవన్ కు దగ్గరయ్యే సంకేతాలిస్తున్నారని పరిశీలకులు అనుమానిస్తున్నారు.

# రెంటికి చెడ్డ రేవడిలా ఆ 10 మంది

**హైదరాబాద్ :** రాజకీయాల్లో గోడ దూకిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పరిస్థితి ప్రస్తుతం ముందు నుయ్యి.. వెనుక గొయ్యి లా తయారైంది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి తమ నియోజకవర్గాలను డెవలప్ చేసుకుందామనో, లేక రాజకీయ భవిష్యత్తును సురక్షితం చేసుకుందామనో భావించి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న ఈ పది మంది ఎమ్మెల్యేలలో ఒక్కరంటే ఒక్కరు కూడా ప్రస్తుతం సంతోషంగా లేరనేది పొలిటికల్ వర్గాల్లో సాగుతున్న ప్రచారం. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి వంటి కొందరు నేతలు తమ ఆవేదనను బహిరంగంగానే వెళ్లగక్కుతుండగా, మిగిలిన వారు లోలోపల రగిలిపోతూ ఉక్కపోతకు గురవుతున్నారు. ఈ ఎమ్మెల్యేల ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన మూలకారణం.. వీరిని కాంగ్రెస్ పార్టీ సాంకేతికంగా, చట్టబద్ధంగా, అధికారికంగా తమలో విలీనం చేసుకోలేకపోవడమే. వీరు కాంగ్రెస్‌లో చేరలేదని స్పీకర్ తీర్పిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ మా ఎమ్మెల్యేలు అయితే మా పార్టీ సమావేశాల్లో ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నిస్తోంది. కోర్టులు, ఎన్నికల సంఘం లేదా సాంకేతిక విచారణల ముందుకు వచ్చినప్పుడు.. మేము కాంగ్రెస్‌లో చేరలేదు, కేవలం మా నియోజకవర్గాల అభివృద్ధి నిధుల కోసమే ముఖ్యమంత్రిని వినతిపత్రాలతో కలిశాం అని స్వయంగా వాంగ్మూలాలు ఇచ్చుకోవాల్సిన విచిత్రమైన, ఆత్మవంచన చేసుకునే పరిస్థితి వీరికి ఏర్పడింది. కాంగ్రెస్‌లో అనధికారికంగా చేరడం వల్ల వీరు ఒకవైపు బీఆర్ఎస్ పార్టీలో దశాబ్దాలుగా అనుభవించిన హోదా, హక్కులు, కార్యకర్తలపై ఉన్న పట్టును పూర్తిగా కోల్పోయారు. మరోవైపు, అధికారికంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే అనే ముద్ర పడకపోవడంతో ప్రభుత్వ స్థాయిలో ఎలాంటి ప్రత్యేక ప్రాధాన్యతా లభించడం లేదు. ఇటు బిఆర్ఎస్‌పై హక్కు లేక, అటు కాంగ్రెస్‌లో చట్టబద్ధమైన గుర్తింపు రాక రాజకీయంగా వీరు పూర్తిగా 'రెంటికి చెడ్డ రేవడి'లా మారిపోయారనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. అధికార పార్టీలో చేరితే నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు వస్తాయని, పనులు శరవేగంగా జరుగుతాయని ఆశించిన ఈ నేతలకు నిరాశే ఎదురవుతోంది. సొంత కాంగ్రెస్ నియోజకవర్గాలకే నిధుల కొరత వేధిస్తున్న తరుణంలో, ఈ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు ప్రాధాన్యత లభించడం లేదు. చివరకు తమ నియోజకవర్గాల చిన్న చిన్న పనుల కోసం మంత్రులను, అధికారులను కలవాలన్నా, లేదా చివరకు నిధుల కోసం ఫోన్ చేసినా అధికారులు, కాంగ్రెస్ పెద్దలు ఫోన్లు ఎత్తడం లేదని సదరు ఎమ్మెల్యేలు తమ అనుచరుల వద్ద తీవ్ర వేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పది మందిలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వంటి వారు పరిస్థితి తీవ్రతను ముందే గ్రహించి, మెల్లగా కాంగ్రెస్ కార్యక్రమాలకు దూరమై తిరిగి బీఆర్ఎస్ వైపు అడుగులు వేశారు. మున్సిపల్ ఎన్నికల్లో తన నియోజకవర్గంలోని ఐదు మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల్ని గెలిపించారు. కానీ, దానం నాగేందర్, పోచారం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావ్, ప్రకాష్ గౌడ్ వంటి మిగిలిన నేతలు ఇటు వెనక్కి వెళ్లలేక, అటు ముందుకూ సాగలేక తీవ్రమైన మానసిక సంఘర్షణను అనుభవిస్తున్నారు. కాంగ్రెస్ కేడర్ కూడా వీరిని తమ సొంత నేతలుగా స్వీకరించకపోవడం, పాత కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌లు వీరికి వ్యతిరేకంగా గ్రూపులు కట్టడం వీరి పరిస్థితిని మరింత దారుణంగా మార్చింది. సొంత పార్టీని వీడి అధికార పక్షంలోకి వెళ్తే అన్నీ బాగుంటాయని అనుకున్న ఈ ఎమ్మెల్యేలకు ప్రస్తుత పరిణామాలు ఒక పెద్ద రాజకీయ పాఠంగా మారాయి. ప్రజామోదం పొందిన పార్టీకి దూరమై, సాంకేతిక చట్టాల చిక్కుల్లో పడి, అధికారంలో ఉన్న పార్టీ నుంచి సరైన గుర్తింపు పొందని ఈ పది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేల భవిష్యత్తు ప్రస్తుతం తీవ్ర అనిశ్చితిలో పడిపోయింది.

## ఇకపై ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల ద్వారా

# వాహనాల ఫిట్‌నెస్ పరీక్షలు

**హైదరాబాద్ :** తెలంగాణలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను మాన్యువల్ విధానం నుంచి ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లకు మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. తొలి దశలో 15 ఏటీఎస్‌లను ఏర్పాటు చేయనున్నారు. ట్రక్కులు, బస్సులు, కార్లు, జీపులు తదితర వాహనాలను సెన్సర్ల ద్వారా పరీక్షిస్తారు. బ్రేకింగ్ సామర్థ్యం, ఇంజిన్ పనితీరు, కాలుష్య ఉద్గారాలు, ఇతర సాంకేతిక ప్రమాణాలను మెషీన్లు ఆటోమెటిక్‌గా అంచనా వేస్తాయి. ఫలితాలను కేంద్ర వాహన్ పోర్టల్‌లో నేరుగా నమోదు చేస్తారు. కాగా, ఈ ఏటీఎస్ కేంద్రాలను 37 ప్రాంతాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో వాహనాల రోడ్డు ఫిట్‌నెస్ పరీక్షల విధానంలో కీలక మార్పు రానుంది. ఇప్పటివరకు మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో మాన్యువల్‌గా నిర్వహిస్తున్న ఫిట్‌నెస్ టెస్టుల స్థానంలో ఇకపై ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లు (ఏటీఎస్) అందుబాటులోకి రానున్నాయి. వాహనం రోడ్డుపై నడవడానికి సురక్షితంగా ఉందా లేదా అన్నది ప్రత్యేక సెన్సర్లు, యంత్రాల ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నారు. రవాణా శాఖ తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా 15 ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటి ఏర్పాటుకు సంబంధించిన టెండర్ ప్రక్రియ దాదాపు పూర్తయినట్లు రవాణా శాఖ వర్గాలు వెల్లడించాయి. తొలి దశలో ఏర్పాటు చేసే కేంద్రాలను డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ కార్యాలయాల పరిధిలో రెండు క్లస్టర్లుగా ఏర్పాటు చేయను న్నారు. అనంతరం ఈ నెట్‌వర్క్‌ను మొత్తం 37 ప్రతిపాదిత ప్రాంతాలకు విస్తరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఏటీఎస్‌లో వాహనాన్ని ప్రత్యేక సెన్సర్లతో కూడిన పరికరాలపై నడిపి స్తారు. ఈ ప్రక్రియలో బ్రేకులు ఎంత సమర్థంగా పనిచేస్తున్నా యి, ఇంజిన్ పనితీరు ఎలా ఉంది, వాహనం నుంచి వెలువడు తున్న కాలుష్య ఉద్గారాలు నిర్ణీత ప్రమాణాల్లో ఉన్నాయా వంటి అంశాలను ఆటోమేటిక్‌గా పరీక్షిస్తారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సాంకేతిక ప్రమాణాలను కూడా యంత్రాల ద్వారా పరిశీలిస్తారు. భారీ, మధ్యతరహా వాహనాలతో పాటు లైట్ మోటార్ వెహికల్స్ కూడా ఏటీఎస్ పరిధిలోకి రానున్నాయి. ట్రక్కులు, బస్సులు వంటి హెవీ, మీడియం వాహనాలతో పాటు కార్లు, జీపులు తదితర తేలికపాటి వాహనాలకు



ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించనున్నారు. దీంతో వాహన రకం ఆధారంగా అవసరమైన సాంకేతిక ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణలో వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలు మాన్యువల్‌గా జరుగుతున్నాయి. ఈ విధానంలో కొన్నిసార్లు వాహనాన్ని పూర్తిస్థాయిలో సాంకేతికంగా పరిశీలించకుండానే పైపైనే చూసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వాహనం నిజంగా రోడ్డు ప్రయాణానికి సురక్షితమైనదేనా అన్న అంశంపై మరింత కచ్చితమైన అంచనా అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఫిట్‌నెస్ పరీక్షలను ఆటోమెటిక్ చేయం ద్వారా పారదర్శకతను పెంచాలని రవాణా శాఖ భావిస్తోంది. ఏటీఎస్‌లో నిర్వహించిన పరీక్షల ఫలితాలు నేరుగా కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖకు చెందిన వాహన్ పోర్టల్‌లో అప్‌లోడ్ అవుతాయి. దీంతో పరీక్షల రికార్డులు డిజిటల్‌గా నమోదవుతాయి. వాహనం ఫిట్‌నెస్‌కు సంబంధించిన సమాచారాన్ని భవిష్యత్‌లో సులభంగా పరిశీలించే అవకాశం ఉంటుంది.

## యోగి బాటలో సువేందు

**కోల్ కత్తా :** పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో దశాబ్దాలుగా నెలకొన్న ధోరణులను సవాలు చేస్తూ సువేందు అధికారి తన పాలనను ఆరంభించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మలు అనుసరించిన కఠినమైన, చట్టబద్ధమైన విధానాన్ని ఆయన అనుసరిస్తున్నారని విశ్లేషకులు గమనిస్తున్నారు. అధికారంలోకి వచ్చి మూడు నెలల్లోనే పాత సమస్యలపై దృష్టి సారించడం ఈ విధానం ప్రధాన లక్షణం. యోగి ఆదిత్యనాథ్ ఉత్తరప్రదేశ్‌లో మాఫియా నెట్‌వర్క్‌లను అణచివేయడం, మహిళలపై దాడులు చేసేవారిపై కఠిన చర్యలు, అక్రమ నిర్మాణాలపై బుల్డోజర్ చర్యలు, అల్లర్ల సమయంలో రాష్ట్రాన్ని శాంతియుతంగా ఉంచడం వంటి అంశాలు గుర్తుంచుకోదగినవి. సువేందు అధికారి కూడా ఇలాంటి సమస్యలపై దృష్టి సారించారు. ఏడు దశాబ్దాలుగా పరిష్కారం కాని అంశాలను త్వరగా అందుకోవడం ఆయన పాలనలో కనిపిస్తోంది. కోల్‌కతా విమానాశ్రయం సమీపంలోని నిర్మాణం విమానాల కదలికకు అడ్డంకిగా మారిన సందర్భంలో కఠిన నిర్ణయం తీసుకోవడం ఇందుకు ఉదాహరణ. ఇలాంటి చర్యలు రాష్ట్రంలో చట్ట పాలనను బలోపేతం చేస్తాయని మద్దతుదారులు వాదిస్తున్నారు. ప్రజా ప్రదేశాల్లో మసీదులు, ఆలయాలు, చర్చిల నుంచి వచ్చే అధిక శబ్దం సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉందని గుర్తించి చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లో ఇలాంటి సమస్యపై యోగి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అనుసరిస్తూ, అవసరమైన చోట్ల మైకుల తొలగింపు జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో మదరసాలు, మసీదుల వద్ద ఏర్పడే గందరగోళాన్ని తగ్గించే ప్రయత్నం కూడా కొనసాగుతోంది. మంత్రి అగ్నిమిత్ర పాల్ త్వరలో ఫలితాలు కనిపిస్తాయని సూచించారు. ఇది మతాల మధ్య సమాన నియమాలను అమలు చేసే ప్రయత్నంగా చూడవచ్చు. ఈ చర్యలపై ముస్లిం అనుకూల పార్టీలు, కొన్ని మసీదు అధికారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. సెక్యూలర్ ఫ్రంట్ ఎమ్మెల్యే నౌసాద్ సిద్దీఖి కుటుంబం నిర్వహించే దర్గా సంబంధిత వ్యక్తులు, కోల్‌కతాలోని నకుడా మసీదు ప్రతినిధులు మైకుల తొలగింపును వ్యతిరేకించారు. సీఎంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయినప్పటికీ ప్రభుత్వం తన విధానంపై స్థిరంగా ఉండటం గమనార్హం. ఇలాంటి వ్యతిరేకత రాజకీయ ధ్రువీకరణకు దారితీసే అవకాశం ఉంది. అయితే చట్టం ముందు అందరూ సమానమనే సూత్రాన్ని నొక్కి చెప్పడం ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. సువేందు అధికారి పాలన ఇప్పటికే యోగి, హిమంత మాదిరిగా చట్టం, శాంతి, అభివద్ధి నినాదంపై దృష్టి సారించింది. కొన్ని నెలల్లోనే పాత సమస్యలపై చర్యలు తీసుకోవడం ప్రజల్లో ఆశను కలిగించవచ్చు. అయితే దీర్ఘకాలిక విజయం చట్ట అమలు సమానత్వం, పక్షపాత రహిత విధానం, సామాజిక సామరస్యం కాపాడటంపై ఆధారపడి ఉంటుంది. వ్యతిరేక పార్టీలు, మత సంస్థల నుంచి వచ్చే ఒత్తిడిని సమర్థవంతంగా నిర్వహించగలిగితే బెంగాల్ రాజకీయాల్లో కొత్త ధోరణి నెలకొనే అవకాశం ఉంది.

## ఈ కేవైసీకి మరో రోజే...

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ గ్యాస్ వినియోగదారులు ఈ కేవైసీ పూర్తి చేయాల్సింది. అయితే ఈ కేవైసీ పూర్తి చేయడానికి ఇప్పటి వరకు గ్యాస్ ఏజెన్సీ కి వెళ్లాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు గ్యాస్ ఏజెన్సీ కి వెళ్లాల్సిన అవసరం లేకుండా మొబైల్ ఫోన్ నుంచి ఫేస్ అథెంటికేషన్ ద్వారా ఈ-కేవైసీ చేసుకునే సదుపాయాన్ని చమురు కంపెనీలు కల్పిస్తున్నాయి. ఎల్‌పీజీ కనెక్షన్ అసలైన వినియోగదారుడిదేనా? అనే విషయాన్ని ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ ధ్రువీకరణ ద్వారా నిర్ధారించడం ఈ-కేవైసీ ఉద్దేశం. ముఖ్యంగా ఉజ్వల పథకం వంటి ప్రయోజనాలు పొందుతున్న వినియోగదారులకు ఆధార్ ఆధారిత ధ్రువీకరణ ప్రాధాన్యత కలిగి ఉంది. ప్రభుత్వం గతంలో స్పష్టం చేసిన ప్రకారం.. ఈ ప్రక్రియను డెలివరీ సిబ్బంది ద్వారా, గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వద్ద లేదా సంబంధిత కంపెనీ మొబైల్ యాప్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు. మొబైల్ ద్వారా ఈ-కేవైసీ చేయాలంటే మీ గ్యాస్ కంపెనీకి సంబంధించిన అధికారిక మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఇండేన్ వినియోగదారులు'ఇండియన్ ఆయిల్ వన్' యాప్, భారత్ గ్యాస్ వినియోగదారులు 'హలో బీపీసీఎల్', హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు 'హెచ్ పీ పే' యాప్‌ను ఉపయోగించవచ్చు. వీటితో పాటు ముఖ గుర్తింపు ద్వారా ఆధార్ ధ్రువీకరణ కోసం 'ఆధార్ ఫేస్ ఆర్ డీ' యాప్ అవసరం అవుతుంది. ఉదాహరణకు ఇండేన్ వినియోగదారులు అయితే ముందుగా 'ఇండియన్ ఆయిల్ వన్' యాప్‌ను ఫోన్‌లో డౌన్లోడ్ చేసుకోవాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయిన తర్వాత 'ఈ కేవైసీ' అనే ఆప్షన్‌ను ఎంచుకోవాలి. అవసరమైన వివరాలను పరిశీలించిన తర్వాత నిబంధనలకు అంగీకారం తెలిపి ఫేస్ స్కాన్ ప్రారంభించాలి. ఆ సమయంలో 'ఆధార్ ఫేస్ ఆర్ డీ' యాప్ తెరుచుకుంటుంది. స్క్రీన్‌పై కనిపించే సూచనలను పాటిస్తూ కెమెరా ముందు ముఖాన్ని చూపిస్తే ఫేస్ ఆథెంటికేషన్ పూర్తవుతుంది. అనంతరం ఈ-కేవైసీ అభ్యర్థనను సబ్మిట్ చేయాలి. మిగతా గ్యాస్ వినియోగదారులు కూడా ఇలాగే పూర్తి చేసుకోవచ్చు. ఫేస్ ఆథెంటికేషన్ సమయంలో మొబైల్ కెమెరా స్పష్టంగా పనిచేసేలా చూసుకోవాలి. ముఖంపై ఎక్కువగా నీడ పడకుండా తగిన వెలుతురు ఉండాలి. కెమెరా ముందు ముఖాన్ని సరిగ్గా ఉంచి స్క్రీన్‌పై కనిపించే సూచనలను పాటించాలి. ఆధార్ బయోమెట్రిక్స్ లాక్ చేసి ఉంటే ఆథెంటికేషన్‌లో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అలాగే ఎల్ పీజీ కనెక్షన్‌కు సంబంధించిన మొబైల్ నంబర్, ఆధార్ వివరాలు సరిగ్గా ఉండటం కూడా ముఖ్యమే. ఈ-కేవైసీ గడువుపై ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో భిన్నమైన తేదీలు ప్రచారంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో 16 ఆగస్టు 2026 తేదీలను పేర్కొంటున్నారు. అయితే దీనిపై సంబంధిత డీలర్ ను సంప్రదించడం మంచిది.

## తెలంగాణలోనూ మఖానా సాగు

**హైదరాబాద్ :** వ్యవసాయ రంగంలో పరస్పర సహకారం కోసం తెలంగాణ, బిహార్ రాష్ట్రాలు ముందుకు వచ్చాయి. తెలంగాణలో విజయవంతమైన ఆయిల్‌పామ్ సాగు విధానాన్ని అధ్యయనం చేయడానికి బిహార్ ఆసక్తి చూపగా.. బిహార్‌లో ప్రసిద్ధి చెందిన మఖానా సాగు, ప్రాసెసింగ్ విధానాలపై తెలంగాణ ఆసక్తి వ్యక్తం చేసింది. సెక్రటేరియట్‌లో తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిహార్ మంత్రి విజయ్‌కుమార్ సిన్హా భేటీ అయి.. ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, పంటల వైవిధ్యీకరణపై చర్చించారు. ఈ రెండు రాష్ట్రాల




వ్యవసాయ శాఖల మధ్య చోటుచేసుకున్న ఈ పరిణామం నూతన వ్యవసాయ సహకారానికి మార్గం సుగమం చేస్తోంది. ఈ మేరకు బిహార్ వ్యవసాయ శాఖ మంత్రి విజయ్‌కుమార్ సిన్హా హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో సమావేశమయ్యారు. ఈ భేటీలో వ్యవసాయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగం, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, కొత్త పంటల సాగు, ప్రాసెసింగ్ పరిశ్రమలు, మార్కెటింగ్ విధానాలపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణ, నర్సరీల అభివృద్ధి, పామాయిల్ ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుపై బిహార్ మంత్రి ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. రాష్ట్రంలో 2025?26లో సుమారు 3.1 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు జరిగి 74 వేల మెట్రిక్ టన్నుల క్రూడ్ పామాయిల్ ఉత్పత్తి అయినట్లు అధికారులు వెల్లడించారు. ఈ నమూనాను పరిశీలించేందుకు బిహార్ నుంచి ప్రత్యేక ప్రతినిధి బృందాన్ని పంపనున్నారు. మరోవైపు బిహార్‌లో విస్తృతంగా సాగయ్యే మఖానా పంటపై తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. ముడి ఉత్పత్తిగా కాకుండా ప్రాసెసింగ్, బ్రాండింగ్, విలువ జోడింపుతో మార్కెట్ చేయడంపై బిహార్ అనుభవాన్ని అధ్యయనం చేయాలని తెలంగాణ భావిస్తోంది. బిహార్‌లో పండ్లు, కూరగాయలు, చిరుధాన్యాల కోసం ప్రత్యేక పంట క్లస్టర్లను అభివృద్ధి చేసిన విధానాన్ని ఆ రాష్ట్ర అధికారులు వివరించారు. ఈ పరస్పర సహకారం వల్ల రెండు రాష్ట్రాల రైతులకు కొత్త పంటలు, సాంకేతికతలు, ప్రాసెసింగ్ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. తెలంగాణకు మఖానా వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుకు మార్గం సుగమం కాగా.. బిహార్‌కు ఆయిల్‌పామ్ వంటి వాణిజ్య పంటను విస్తరించే అవకాశం లభిస్తుంది. ఇరు రాష్ట్రాల శాస్త్రవేత్తలు, రైతుల బృందాల పర్యటనల ద్వారా ఉత్తమ పద్ధతుల మార్పిడి మరింత వేగవంతం కానుంది.

## బిజినెస్

### ఐపీవోకు ముత్తూట్ ఫిన్‌కార్ప్.. రూ.3,000 కోట్లపై కన్ను




**న్యూఢిల్లీ:** ముత్తూట్ పప్పచాన్ గ్రూప్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుగుణంగా క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. తద్వారా రూ. 3,000 కోట్లు సమీకరించే ప్రణాళికల్లో ఉంది. నిధులను మూలధన పటిష్టతకు వినియోగించనుంది. ప్రాస్పెక్టస్ ప్రకారం కంపెనీ మొత్తం తాజా ఈక్విటీ జారీ ద్వారా నిధులను సమకూర్చుకోనుంది. భవిష్యత్ అవసరాల కోసం టైర్--1 మూలధనాన్ని పెంచుకునేందుకు ఐపీవో పెట్టుబడులను వెచ్చించనుంది. డైవర్సిఫైడ్ ఎన్‌బీఎఫ్‌సీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ ప్రధానంగా బంగారు ఆభరణాలపై రుణాలందిస్తోంది. అయితే బిజినెస్ రుణాలు, ఆస్తులపై రుణాలు, సప్లై చైన్ ఫైనాన్సింగ్, డిజిటల్ రుణాలు, మైక్రోఫైనాన్స్, గృహ రుణాలు తదితరాలతో పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. రెండు దశాబ్దాలుగా బంగారు ఆభరణాలపై రుణాలు సమకూర్చుతోంది. దేశవ్యాప్తంగా బ్రాంచీల నెట్‌వర్క్‌ను విస్తరించింది. 2026 మార్చి 31కల్లా నిర్వహణలోని ఆస్తులు (ఏయూఎం) రూ. 73,445 కోట్లకు చేరాయి. 5,610 బ్రాంచీలను కలిగి ఉంది.

### కేవలం ఒక్క రూపాయి.. 24 రోజుల వ్యాలిడిటీ!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) తన ఫ్రీడమ్ 2.0 పథకం కింద 2026 స్వాతంత్ర్య దినోత్సవం కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రవేశపెట్టింది. ఈ ఆఫర్‌లో భాగంగా.. వినియోగదారులు కేవలం రూ.1కే కొత్త బీఎస్‌ఎన్‌ఎల్ సిమ్ కార్డును పొందవచ్చు. ఈ ఆఫర్ ఆగస్టు 12 నుంచి సెప్టెంబర్ 12 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. కొత్త వినియోగదారులు రోజూ 1జీబీ డేటా, 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత వాయిస్ కాలింగ్‌ను కూడా పొందుతారు. వ్యాలిడిటీ 24 రోజులు మాత్రమే. కొత్త సిమ్ కనెక్షన్ కోసం అధిక మొత్తం చెల్లించకుండా బీఎస్‌ఎన్‌ఎల్ సేవలను ప్రయత్నించాలనుకునే వినియోగదారులకు ఈ ఆఫర్ ఉపయోగకరంగా ఉంటుంది.

రూ.2,399 ప్లాన్!

బీఎస్‌ఎన్‌ఎల్ తీసుకొచ్చిన రూ. 2399 రీఛార్జ్ ప్లాన్ ద్వారా 412 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. రోజుకి 2 జీబీ డేటా, 100 ఎస్ఎమ్ఎస్‌లు పొందవచ్చు. ఆఫర్ వ్యాలిడిటీ ఉన్నంత వరకు అపరిమిత కాల్స్ ఆస్వాదించవచ్చు. అయితే ఈ ఆఫర్ కూడా కేవలం సెప్టెంబర్ 12 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని సంస్థ వెల్లడించింది. నిజానికి చాలా కంపెనీలు యాన్యువల్ ప్లాన్ కింద 365 రోజుల వ్యాలిడిటీ మాత్రమే అందిస్తాయి. కానీ బీఎస్ఎన్ఎల్ మాత్రం మరో 47 రోజుల వ్యాలిడిటీని అదనంగా అందిస్తుంది. అంటే ఏడాది పూర్తయినా ఇంకా కొన్ని రోజులు రీఛార్జ్ చేసుకోవాల్సిన అవసరం ఉండదన్నమాట. ఇది యూజర్లకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

# బ్యాకప్ లేకుండానే.. క్షణాల్లో కొత్త ఫోన్‌లోకి వాట్సాప్ డేటా

లకొత్తగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు చేసినప్పుడు.. చాలా మంది తమ పాత ఫోన్‌లోని వాట్సప్ చాట్‌లు, ఫొటోలను బ్యాకప్ చేయడానికి గూగుల్ డ్రైవ్ లేదా ఐక్లౌడ్ వంటి థర్డ్ పార్టీ బ్యాకప్‌లపై ఆధారపడుతుంటారు వాస్తవానికి ఈ డేటాను సులువుగా ట్రాన్స్‌ఫర్ చేయడానికి వాట్సప్ ఎప్పటి నుంచో చాట్ ట్రాన్స్‌ఫర్ ఫీచర్‌ను అందిస్తోంది. దీని గురించి అవగాహన లేక చాట్ హిస్టరీని బ్యాకప్ చేసి.. మళ్లీ కొత్తగా వాట్సప్‌ను ఇన్‌స్టాల్ చేసి రీస్టోర్ చేస్తున్నారు. దీనివల్ల మొబైల్ డేటా, సమయం రెండూ వృథా అవుతుంటాయి. వాట్సప్ అందించే చాట్ ట్రాన్స్‌ఫర్ వాడితే క్షణాల్లో మీ చాట్ కొత్త ఫోన్‌లో ప్రత్యక్షమవుతుంది. దీన్నెలా ఉపయోగించాలంటే? తొలుత పాత ఫోన్‌లో వాట్సప్ ఓపెన్ చేసి సెట్టింగ్‌లోకి వెళ్లాలి. అందులో చాట్స్ ఆప్షన్ క్లిక్ చేయాలి. ట్రాన్స్‌ఫర్ చాట్స్ ఆప్షన్ ఎంపిక చేసుకొని 'స్టార్ట్' బటన్ నొక్కితే క్యూఆర్ కోడ్ స్కానర్ ఓపెన్ అవుతుంది. ఆపై కొత్త ఫోన్లో మొదట వాట్సప్ ఇన్‌స్టాల్ చేసి ఓపెన్ చేయాలి. టర్మ్స్ అండ్ కండిషన్స్ యాక్సెప్ట్ చేయాలి. పాత ఫోన్‌లోని వాట్సప్ నంబరుతో కొత్త ఫోన్‌లో వాట్సప్ లాగిన్ అవ్వాలి. ఓటీపీతో వెరిఫై కావాల్సి ఉంటుంది. అప్పుడు స్క్రీన్‌పై డేటా ట్రాన్స్‌ఫర్ ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని క్లిక్ చేయగానే కొత్త ఫోన్ స్క్రీన్‌పై కనిపించే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి.

రెండు ఫోన్లను కనెక్ట్ చేయాల్సిన అనుమతులను యాక్సెప్ట్ చేయాలి. ప్రక్రియ పూర్తయ్యాక మీ పాత ఫోన్‌లోని చాట్‌లు, ఫొటోలు, వీడియోలు అన్నీ యథావిధిగా కొత్త ఫోన్‌లోకి




వచ్చేస్తాయి. నూరు శాతం డేటా ట్రాన్స్‌ఫర్ పూర్తయ్యేవరకు రెండు ఫోన్‌లలో వాట్సప్‌ను మూసివేయకుండా పక్కపక్కనే ఉంచాలి. స్మార్ట్‌ఫోన్లలో వైఫై, లొకేషన్ ఆన్‌లోనే ఉంచాలి. ఈ పద్ధతి ఆండ్రాయిడ్ టు ఆండ్రాయిడ్, ఐఫోన్ టు ఐఫోన్‌కు మాత్రమే పనిచేస్తుంది.

ప్రయోజనాలు ఇవీ: మీ వాట్సప్ డేటాను థర్డ్ పార్టీ క్లౌడ్‌లో అప్‌లోడ్ చేసి, మళ్లీ డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉండదు. కాబట్టి ఇంటర్నెట్ ఆదా అవుతుంది. డేటా నేరుగా ఫోన్ టు ఫోన్‌కి బదిలీ కావడం వల్ల సమయం ఆదా అవుతుంది. ఇతర యాప్‌లు లేదా క్లౌడ్ సర్వీస్‌ల ప్రమేయం ఉండదు కాబట్టి మీ డేటా పూర్తి సురక్షితంగా ఉంటుంది.

## విలీనానికి ఉబర్- రాపిడో చర్చలు.. ఆ విషయంలో బ్రేక్!

లఅమెరికా రైడ్ హెయిలింగ్ సంస్థ ఉబర్, భారత్‌కు చెందిన స్టార్టప్ కంపెనీ రాపిడో కలిసి విలీనం దిశగా అడుగులు వేశాయా? దేశీయంగా తమ కార్యకలాపాలను కలిసి నిర్వహించేందుకు చర్చలు జరిపాయా? అంటే అవుననే అంటున్నాయి సంబంధిత వర్గాలు. కానీ, యాజమాన్యం విషయంలో ఇరు సంస్థల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ డీల్‌కు బ్రేక్ పడినట్లు తెలిసింది. తాజాగా ఈ అంశం వెలుగులోకి వచ్చింది. ఉబర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి ఈ ఏడాది మే నెలలో ఐదు రోజుల పాటు భారత్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. దేశంలో పెట్టుబడులు, వ్యాపార విస్తరణ ప్రణాళికలపై ఆయన వరుస సమీక్షలు జరిపారు. ఈ క్రమంలోనే రాపిడోతో విలీనం అంశం చర్చకు వచ్చినట్లు ఎకనమిక్ టైమ్స్ తెలిపింది. క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలందిస్తున్న ఇరు సంస్థలు కలిసి పనిచేయాలని ఉబర్ తొలుత ప్రతిపాదించింది. దేశీయంగా తమ కార్యకలాపాలను రాపిడో బృందమే నిర్వహించాలని తన ప్రతిపాదనలో పేర్కొంది. అయితే, రాపిడో మాత్రం అందుకు పూర్తి భిన్నమైన ప్రతిపాదనతో ముందుకొచ్చింది. ఉబర్ భారత వ్యాపారాన్ని పూర్తిగా తమకు క్యాష్- స్టాక్ లావాదేవీ రూపంలో విక్రయించాలని పేర్కొంది. రాపిడోలో ఉబర్




మైనారిటీ వాటాదారుగా ఉండేలా ప్రతిపాదన తీసుకొచ్చింది. కానీ, భారత్‌లో తమ వ్యాపారాన్ని పూర్తిగా విక్రయించడం ఇష్టంలేని ఉబర్ ఇందుకు నో చెప్పింది. దీంతో డీల్‌కు బ్రేక్ పడినట్లు తెలిసింది. ప్రస్తుతం రెండు కంపెనీలు వేర్వేరుగా తమ కార్యకలాపాలను నిర్వహించుకుంటున్నాయి. అంతేకాదు రాపిడోకు పోటీగా ఉబర్ తన బైక్ ట్యాక్సీ సేవలను మరో 100 నగరాల్లో ప్రారంభించింది. మొత్తంగా 220 నగరాలకు ఈ సేవలను విస్తరించింది.

# టెస్ట్ నం 600.. చారిత్రక మ్యాచ్‌కు భారత్ సిద్ధం

**నేటి నుంచి శ్రీలంకతో తొలి టెస్టు**
**ఆతిథ్య స్పిన్నర్లతో గిల్ సేనకు పరీక్ష**
**ఉదయం10 నుంచి సోనీ స్పోర్ట్స్‌లో**

గాలె: దేశ ప్రజలంతా 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో ఉండగా.. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని భారత క్రికెట్ జట్టు చరిత్రాత్మక మైలురాయిని చేరుకోనున్నది. తమ టెస్టు ప్రస్థానంలో 600వ మ్యాచ్‌లో భాగంగా గాలె గడ్డపై శ్రీలంకతో తలపడనుంది. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా తర్వాత ఈ ఘనత సాధించిన మూడో జట్టుగా భారత్ చరిత్రకెక్కనుంది. రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా శనివారం మొదలయ్యే ఈ పోరుతో 50 టెస్టు మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చిన ఆసియా తొలి మైదానంగా గాలె నిలవనుంది. మరోవైపు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే ఈ సిరీస్‌ను 2-0తో క్లీన్ స్వీప్ చేయడం ఇరు జట్లకు అత్యంత కీలకం. దాంతో ఆట ఆరంభానికి ముందే ఈ పోరు అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తోంది. లంకలో అడుగు పెట్టింది మొదలు ముమ్మర ప్రాక్టీస్ చేసిన గిల్‌సేన.. ఆతిథ్య జట్టు చేతిలో గత 18 ఏండ్లుగా ఒక్క సిరీస్ కూడా ఓడిపోని రికార్డును కొనసాగించాలని పట్టుదలగా బరిలోకి దిగుతోంది. ఇంకోవైపు స్వదేశంలో అనుకూలతలకు తోడు తమకు అత్యంత బలమైన స్పిన్ వలతో భారత్ పని పట్టాలని లంక ఆశిస్తోంది. దాంతో గాలె పోరు తొలి రోజు నుంచే రసవత్తరంగా సాగే అవకాశం కనిపిస్తోంది.

**రెడ్ బాల్ రీసెట్‌పై గంభీర్ దృష్టి**

గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ టీ20 ప్రపంచకప్, ఆసియా కప్, చాంపియన్స్ ట్రోఫీ లాంటి పరిమిత ఓవర్ల టోర్నీల్లో విజేతగా నిలిచింది. ఏ కోచ్‌కైనా ఇది గొప్ప ఘనతే అయినా.. గౌతీ మాత్రం ఇంటాబయటా తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నాడు. అందుకు ప్రధాన కారణం స్వదేశంలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో టెస్టు సిరీస్‌ల్లో ఎదురైన అవమానకర ఓటములే. ఈ వైట్‌వాష్‌లు మన జట్టు డబ్ల్యూటీసీ ఫైనల్ ఆశలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఈ సిరీస్ ఓడిపోతే గంభీర్ పదవికి తక్షణ ముప్పేమీ లేకపోయినా.. టెస్టుల్లో భవిష్యత్తు కార్యాచరణపై బోర్డు వర్గాల్లో తీవ్ర చర్చ సాగే అవకాశం ఉంది. దాంతో ఈ సిరీస్ నెగ్గి సంప్రదాయ ఫార్మాట్‌లో జట్టు ఆటను గాడిలో పెట్టాలని గౌతీ భావిస్తున్నాడు. అయితే గాలెలో లంకకు అద్భుత రికార్డుంది.

1998 నుంచి ఇక్కడ ఆడిన 49 టెస్టుల్లో ఆతిథ్య జట్టు ఏకంగా 27 మ్యాచ్‌లు గెలిచింది. మురళీధరన్, రంగన హెరాత్ శకం ముగిసినప్పటికీ ప్రభాత్ జయసూర్య, రమేష్ మెండిస్ రూపంలో లంకకు బలమైన స్పిన్ దళం ఉంది.




గతంలో మిచెల్ శాంట్నర్, సైమన్ హార్మర్ స్పిన్ ధాటికి చేతులెత్తేసిన భారత్ బ్యాటర్లకు ఇది మళ్లీ పెద్ద పరీక్షే కానుంది. ఈ నేపథ్యంలో కెప్టెన్ గిల్ బ్యాటర్‌గానూ జట్టును ముందుండి నడిపించాల్సిన అవసరం ఉంది. టాపార్డర్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, గాయపడ్డ సాయి సుదర్శన్ స్థానంలో వన్‌డౌన్‌లో బరిలోకి దిగే దేవదత్ పడిక్కల్ నుంచి భారీ పరుగులు అవసరం. కీపర్ రిషభ్ పంత్, స్పెషలిస్ట్ బ్యాటర్‌గా సర్ఫరాజ్ కంటే మొగ్గున్న ధ్రువ్ జురెల్ కెరీర్‌కు ఈ సిరీస్ అత్యంత కీలకం కానుంది. ఫామ్ కోల్పోయిన ఈ ఇద్దరూ లంక స్పిన్నర్లను ఎలా ఎదుర్కొంటారనేది ఆసక్తికరం. ఆల్‌రౌండర్ జడేజా జట్టులో అత్యంత సీనియర్ ఆటగాడిగా స్పిన్ విభాగానికి నేతృత్వం వహించనున్నాడు. అతనికి తోడుగా చైనామన్ కుల్‌దీప్, మానవ్ సుతార్‌తో కలిపి ముగ్గురు స్పిన్నర్లు, సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ రూపంలో ఇద్దరు పేసర్లతో భారత్ బరిలోకి దిగే అవకాశం ఉంది.

**లంక స్పిన్ అస్త్రంతో..**

గత 13 నెలల్లో రెండు టెస్టులు ఆడిన ధనంజయ డిసిల్వా నాయకత్వంలోని శ్రీలంక, సొంతగడ్డపై తమ స్పిన్ అస్త్రాలతో భారత్‌ను దెబ్బతీయాలని భావిస్తోంది. దశాబ్ద కాలంగా లంక టాప్ వికెట్ టేకర్‌గా ఉన్న స్పిన్ లీడర్ ప్రభాత్ జయసూర్యతో పాటు రమేష్ మెండిస్ ఆతిథ్య జట్టు ప్రధాన బౌలింగ్ అస్త్రాలుగా మారనున్నారు. అనుభవం కోసం వికెట్ కీపర్ బ్యాటర్ నిరోషన్ డిక్‌వెలాను ఆతిథ్య జట్టు తిరిగి జట్టులోకి తీసుకుంది. అయితే గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా పిచ్‌పై కాస్త తేమ ఉంటే ఆరంభంలో బ్యాటింగ్‌కు అనుకూలించే చాన్సుంది.

**తుది జట్లు (అంచనా)**

భారత్ : రాహుల్, జైస్వాల్, పడిక్కల్, గిల్ (కెప్టెన్), పంత్ (కీపర్), జురెల్, జడేజా, సుతార్, కుల్‌దీప్ , సిరాజ్, ప్రసిద్ధ్.

శ్రీలంక : ఇగాలగమగే, నిషాన్ , చందిమల్, కమిందు మెండిస్, డిసిల్వా (కెప్టెన్), డిక్‌వెలా (కీపర్), దినూష, ప్రభాత్, రమేష్, అసిత ఫెర్నాండో, లహిరు కుమార.

## స్పోర్ట్స్

### అర్ధ శతాబ్ద ఆకలి తీరేనా.. నేటి నుంచే హాకీ ప్రపంచ కప్..




**అమ్‌స్టెల్‌వీన్ (నెదర్లాండ్స్):** వరుసగా రెండు ఒలింపిక్ పతకాలు అందుకొని పూర్వవైభవం దిశగా ముందుకెళ్తున్న భారత హాకీ జట్టు అత్యంత ప్రతిష్టాత్మక ప్రపంచ కప్‌లోనూ మళ్లీ తన మార్కు చూపెట్టేందుకు సిద్ధమైంది. మెగా టోర్నీలో అర్ధ శతాబ్దానికి పైగా అందని ద్రాక్షగా ఉన్న కప్పు కరువుకు తెరదించడమే లక్ష్యంగా భారత పురుషుల హాకీ జట్టు తాజా ఎడిషన్ ఎఫ్ఐహెచ్ వరల్డ్ కప్ వేటను ప్రారంభించనుంది. తొలిసారి క్వార్టర్ ఫైనల్ దశ లేకుండా సరికొత్త ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నీలో పూల్-డిలో బరిలో నిలిచిన 8వ ర్యాంకర్ భారత్ శనివారం జరిగే తమ తొలి పోరులో 15వ ర్యాంకర్ వేల్స్‌తో 8వ ర్యాంకర్ తలపడనుంది. ఒలింపిక్స్‌లో వరుసగా ఎనిమిది స్వర్ణాలు నెగ్గిన ఘన చరిత్ర ఉన్న భారత్.. ప్రపంచకప్‌లో మాత్రం ఆ స్థాయిలో రాణించలేకపోయింది. 1971లో మొదలైన ఈ టోర్నీ తొలి రెండు ఎడిషన్లలో వరుసగా కాంస్యం, రజతం నెగ్గి.. 1975లో అజిత్‌పాల్ సింగ్ సారథ్యంలో స్వర్ణ చరిత్ర సృష్టించిన తర్వాత మరో కప్పు కాదు కదా కనీసం పతకం దరిదాపుల్లోకి కూడా రాలేదు. అయితే, ఈసారి హర్మన్‌ప్రీత్ సింగ్ నాయకత్వంలో పక్కా ప్రణాళికతో బరిలోకి దిగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవ వేళ వేల్స్‌ను ఓడించి శుభారంభం చేయడం ద్వారా 51 ఏండ్ల కప్పు కలను నిజం చేసేందుకు తొలి అడుగు బలంగా వేయాలని పట్టుదలతో ఉంది. టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకాలు సాధించిన భారత్ అదే నిలకడను ప్రపంచకప్‌లో పునరావృతం చేయాలని భావిస్తోంది. హాకీ ప్రో లీగ్ యూరోపియన్ లెగ్‌లో ప్రపంచ చాంపియన్ జర్మనీ, ఒలింపిక్ విజేత నెదర్లాండ్స్‌ను ఓడించడంతో పాటు స్వదేశంలో ఆసియా కప్ నెగ్గడం జట్టు ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. పూల్-డీలో తదుపరి ఇంగ్లండ్ (3వ ర్యాంక్), పాకిస్థాన్ (12వ ర్యాంక్) వంటి కఠిన జట్లతో తలపడాల్సిన నేపథ్యంలో వేల్స్‌పై గెలిచి పూర్తి పాయింట్లు సాధించడం భారత్‌కు అత్యంత కీలకం కానుంది.

**బరిలో అమ్మాయిలూ..**

పురుషుల టోర్నీతో సమాంతరంగా జరిగే అమ్మాయిల వరల్డ్‌కప్‌లో సలీమా టెటె కెప్టెన్సీలో భారత్ అదృష్టాన్ని పరీక్షించుకోనుంది. అమ్మాయిల విభాగంలో 1974 ఎడిషన్‌లో నాలుగో స్థానంలో నిలవడమే మన జట్టుకు అత్యుత్తమ ప్రదర్శన. ఈసారి ఎలాగైనా పతకం నెగ్గాలని ఆశిస్తున్న టెటె సేన పూల్-డీలో భాగంగా ఆదివారం చైనాతో టైటిల్ వేటను ఆరంభించనుంది. 18న సౌతాఫ్రికా, 20న ఇంగ్లండ్ తో పోటీ పడనుంది.

**ఫార్మాట్ ఇలా..**

పురుషులతో పాటు మహిళల విభాగంలో ఈ ప్రపంచకప్‌లో తలపడుతున్న 16 జట్లను నాలుగు పూల్స్‌గా విడదీశారు. ఒక్కో పూల్‌లో నాలుగు జట్లు మిగతా మూడు ప్రత్యర్థులతో ఒక్కో మ్యాచ్ ఆడతాయి. ప్రతీ పూల్‌లో టాప్-2లో నిలిచిన టీమ్స్.. తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తాయి. ఈ దశలోనూ అగ్రస్థానంలో నిలిచిన రెండు జట్లు సెమీస్‌కు (ఈసారి టోర్నీలో క్వార్టర్స్ దశను తొలగించారు) క్వాలిఫై అవుతాయి. మహిళల ఫైనల్ ఈనెల 29న, అబ్బాయిల తుదిపోరు 30న జరుగుతుంది.

# హైదరాబాదీ వైబ్ కనిపిస్తుంది!



ఎంసీ హరి, మనోజ్, శశిధర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'అమీర్ లోగ్'. రమణారెడ్డి సోమ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి మాధవి రెడ్డి సోమ నిర్మాత. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సంస్థ ఈ చిత్రాన్ని ఈ నెల 21న విడుదల చేస్తున్నది. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రమణారెడ్డి చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'హైదరాబాదీ వైబ్ ఉన్న సినిమా ఇది. ఇక్కడ ప్రజల జీవితానికి ప్రతీకలా ఉంటుంది. ఈ కథలో అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయి. హైదరాబాదీ నేటివిటీ అందరిని మెప్పిస్తుంది' అన్నారు. బస్తీలో పుట్టి పెరిగిన తాను..ఓ బస్తీ కథతో తయారైన సినిమాలో నటించడం ఆనందంగా ఉందని హీరో ఎంసీ హరి పేర్కొన్నారు. వేద జలంధర్, రావణ్ నిట్టూరు, విశ్వేందర్ రెడ్డి, సాయియోగి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: స్మరణ్‌సాయి, దర్శకత్వం: రమణా రెడ్డి సోమ.



# కర్నల్ వెంకట్‌రెడ్డి కామెడీ

అగ్ర కథానాయకుడు వెంకటేశ్, నందమూరి కల్యాణ్‌రామ్ కాంబినేషన్‌లో అగ్ర దర్శకుడు అనిల్ రావిపూడి ఓ భారీ వినోదాత్మక మల్టీస్టారర్‌ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. వెంకీ సరసన కీర్తి సురేశ్, కల్యాణ్‌రామ్‌కి జోడీగా కృతి శెట్టి నటిస్తున్న ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. 40ఏండ్ల సినీ ప్రస్థానాన్ని వెంకటేశ్ పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌లో, సన్ గ్లాసెస్, స్కార్ఫ్ ధరించి పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న వెంకటేశ్‌ని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఓ స్పోర్ట్ యుటిలిటి వెహికల్ పక్కన నిల్చుని సీరియస్‌గా చూస్తున్న ఆయన లుక్‌ని బట్టి ఇందులో రగ్గ్‌డ్ మిలటరీ ఆఫీసర్‌గా వెంకటేశ్ కనిపించబోతున్నారనే విషయం అర్థమవుతున్నది. కౌంటర్ టెర్రరిజం, హోస్టేజ్ నెగోషియేషన్‌లో నిపుణుడైన 'కర్నల్ వెంకట్‌రెడ్డి'గా ఈ పోస్టర్ ద్వారా వెంకటేశ్‌ని పరిచయం చేశారు. వెంకీ, కల్యాణ్‌రామ్ మధ్య ఉండే కెమిస్ట్రీ, కామెడీ సినిమాకు మరింత బలాన్ని చేకూర్చనున్నాయని, హ్యూమర్, ఎమోషన్స్, ఫ్యామిలీ డ్రామాతో సాగే అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్‌టైనర్ ఇదని మేకర్స్ చెబుతున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా: సమీర్‌రెడ్డి, సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్, సమర్పణ: సురేశ్ ప్రొడక్షన్స్, జీ స్టూడియోస్, శ్రీమతి అర్చన.



# పోతురాజు ఆహార్యంలో మేఘాంశ్

రియల్‌స్టార్ శ్రీహరి తనయుడు మేఘాంశ్ శ్రీహరి హీరోగా ఓ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ తెరకెక్కుతున్నది. లెల్లా రోహిత్ దర్శకుడు. లెల్లా రాహుల్ నిర్మాత. ఆగస్ట్ 15న శ్రీహరి జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సంస్కృతిలో భాగమైన పోతురాజు ఆహార్యంలో ఉన్న మేఘాంశ్ శ్రీహరి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. పోతురాజు గెటప్‌లో మేఘాంశ్ కనిపిస్తుండగా, అతని నేపథ్యంలో శ్రీహరి కూడా కనిపిస్తుండటం ఈ ఫస్ట్‌లుక్‌కి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే 50శాతం ఈ సినిమా షూటింగ్‌ని పూర్తి చేసుకున్నదని, త్వరలోనే టైటిల్ గ్లింప్స్‌ని కూడా విడుదల చేస్తామని మేకర్స్ ప్రకటించారు. ఈ గ్లింప్స్ ద్వారా ఈ సినిమాలోని హీరో ప్రపంచాన్ని ఆవిష్కరించనున్నట్టు వారు తెలిపారు.

# తెలంగాణ ప్రేమకథ శనార్తి



'రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్‌రాజ్, తెలంగాణ జానపద గీతాల ద్వారా పేరు తెచ్చుకున్న నాగదుర్గ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'శనార్తి' శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. సంపత్‌నంది టీమ్ వర్క్స్, శ్రీధనలక్ష్మి ప్రొడక్షన్స్ పతాకాలపై కేవీ శ్రీధర్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజ్‌గణేష్ దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. ఈ సందర్భంగా ఆవిష్కరించిన టైటిల్ పోస్టర్ 'ఏ టేల్ ఆఫ్ కల్చర్' అనే ట్యాగ్‌లైన్‌తో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, వేడుకల్ని ప్రతిబింబించేలా ఉంది. అగ్ర దర్శకుడు, చిత్ర నిర్మాతల్లో ఒకరైన సంపత్‌నంది చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'తెలంగాణ పల్లెల్లో ప్రజలు ఆత్మీయంగా పలకరించుకునే సందర్భంలో ఉపయోగించే పదం 'శనార్తి'. ఈ ప్రేమకథకు ఈ పదం అచ్చంగా సరిపోతుంది. అఖిల్‌రాజ్-నాగదుర్గ జోడీ ఈ కథకు బాగా కుదిరారు' అన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: సురేష్ బొబ్బిలి, సమర్పణ: ఆదిత్య మూవీస్, దర్శకత్వం: రాజ్‌గణేష్ ఉప్పునూత



# కీర్తి నిజంగా వేరే లెవల్

కీర్తిసురేశ్ తెరపైనే కాదు. రియల్ లైఫ్‌లోనూ షార్ప్‌గా ఉంటారు. తనపై వచ్చే విమర్శలను తిప్పికొట్టడంలో ఆమె శైలి ప్రత్యేకంగా ఉంటుంది. తాజాగా ఆమె నాని హీరోగా నటిస్తున్న 'ది ప్యారడైజ్' సినిమాలో భాగమైంది. ఆ సినిమాలోని ఓ ప్రత్యేక గీతంలో కీర్తి సురేశ్ నర్తించింది. ఈ విషయంపై ఓ యువతి.. అవకాశాలు లేక ఐటమ్ సాంగ్ చేసిందంటూ కీర్తి సురేశ్‌ని విమర్శిస్తూ తన ఇన్‌స్టాలో ఓ వీడియోని షేర్ చేసింది. పైగా 'ది ప్యారడైజ్' సినిమాను కన్నడ సినిమాగా ఆమె ఆ వీడియోలో పేర్కొన్నది. ఈ విమర్శపై కీర్తి సురేశ్ కూల్‌గా తనదైన శైలిలో సమాధానమిచ్చింది. 'ది ప్యారడైజ్'ని కన్నడ సినిమా అనడంపై 'వేరే లెవల్..' అంటూ కీర్తి సైటెర్ విసిరింది. 'చిన్న కరెక్షన్.. నాని నటిస్తున్న తెలుగు సిని మా.. కన్నడ సినిమా కాదు' అంటూ కౌంటరిచ్చింది. అంతే.. సరిగ్గా చెప్పావ్ అన్నట్టుగా పలువురు నెటిజన్లు కీర్తి సురేశ్‌ని అభినందిస్తూ కామెంట్లు పెడుతున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967